teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక



పాఠకులకు ప్రకటన కర్తలకు
మిత్రులకు శ్రేయోభిలాషులకు
**మకర సంక్రాంతి**
శుభాకాంక్షలు

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆఫీస్‌కి మంగళవారం సెలవు. బుధవారం పేపర్ వెలువడదు. పునర్దర్శనం గురువారం

- చీఫ్ ఎడిటర్

ములుగు | సంపుటి : 03 | సంచిక : 251 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 14 జనవరి 2025 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



# ఆఫర్ల పేరిట సైబర్ కేటుగాళ్ల కొత్త ఎత్తుగడలు

పండగ పేరిట రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు

ప్రజలకు సైబర్ క్రైమ్ పోలీసులు కీలక సూచనలు

సంక్రాంతి పండగను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. పండగ వేళ ఆఫర్ల పేరిట సైబర్ కేటుగాళ్ల కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. ఉచిత రీ ఛార్జులు, గిఫ్ట్‌లు అంటూ ఆశ చూపి బురిడి కొట్టిస్తున్నారు.



02

# మంత్రి పొంగులేటికి నిరసన సెగ

## సొంత నియోజకవర్గంలో తిరగబడ్డ ఓ కుటుంబం

నిన్న లిస్ట్ లో ఉన్న పేరు నేడు లేదంటూ ఆరోపణలు


అనర్హులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎలా..?

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల్లో ఆందోళన

పారదర్శకత ఉందా.. లేదా..?

తెలంగాణ రాష్ట్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకై తెచ్చిన పథకం ఇందిరమ్మ ఇల్లు. ప్రభుత్వం పదే పదే చెప్తూ.. పారదర్శకంగా అమలు చేస్తాం.. పేదలే.. అర్హులే లబ్ధిపొందేలా చర్యలు తీసుకుంటాం అంటూ ఎన్నెన్నో ప్రకటనలు చేసిన విషయం తెలిసిందే.. కాగా నేడు ప్రభుత్వానికి ఈ పథకం లబ్ధిపొందుటలో నిరసన సెగ ఎదురైంది. ఈ పథకంలో పారదర్శకత ఉందా.. లేదా..? అనేది ప్రశ్నర్ధకంగా మారింది.





# వెంకటాపూర్ ఓపెన్ కాస్ట్‌కు అనుకూలంగా సర్వే రిపోర్ట్స్

మూడేండ్లుగా వివిధ సంస్థలతో సర్వే చేయించిన సింగరేణి

బ్లాస్టింగ్‌లు జరిపినా రామప్ప టెంపుల్ కు ఇబ్బంది ఉండదు

ఐఐటీ మద్రాస్, ఎన్‌జీఆర్ఐ సర్వే బృందాల వెల్లడి

స్థానిక ప్రజలు ప్రభావితమయ్యే అవకాశం..?

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో రామప్ప ఆలయానికి సుమారు 6 కిలోమీటర్ల దూరంలో వెంకటాపూర్ గ్రామ శివారులో 40.43 మిలియన్ టన్నుల బొగ్గు నిక్షేపాలు ఉన్నట్లు సింగరేణి సంస్థ గుర్తించింది.

ములుగు, జనవరి 13 (తీన్మార్ న్యూస్): అన్ని రకాల సర్వేలు జరిపి 19 ఏండ్ల పాటు బొగ్గు తవ్వకాలు జరపాలని పర్మిషన్లు తీసుకుంది. 314 హెక్టార్ల అటవీ భూములు, 1,480 హెక్టార్ల వ్యవసాయ, ప్రభుత్వ అసైన్డ్ భూములను సేకరించాలని రిపోర్ట్ తయారు చేసింది. గతంలోనే కొంత భూమిని సేకరించి హద్దులు కూడా నిర్ణయించారు. రైతులకు పరిహారం అందించి, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ

మిగతా 2 లో



02

## సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన హరీశ్‌రావు

డమ్మీ హామీలిచ్చినట్టు ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చావా..?

రైతులను కుడి ఎడమలుగా దగా చేస్తోందని ఆరోపణలు



02

## పోడు భూములకూ.. రైతు భరోసా

ఇచ్చుటకు సర్కార్ నిర్ణయం

ఈ పథకం కోసం ప్రత్యేక మార్గదర్శకాలు జారీ



## బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయానికి పండుగ శోభ సంతరించుకుంది

### రాష్ట్ర ప్రజలకు కెసిఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు

పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు నాలుగున్నర లక్షల కోట్ల రూపాయలను వ్యవసాయ రంగ అభివృద్ధికి ఖర్చు చేశామని రాజకీయాలకు అతీతంగా రైతన్న సంక్షేమమే ధ్యేయంగా, రాజీపడకుండా పదేళ్ల ప్రగతి ప్రస్థానాన్ని నేటి ప్రభుత్వం కొనసాగించాలని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు.

హైదరాబాద్, జనవరి 13 (తీన్మార్ న్యూస్): తద్వారా రైతు పండుగ సంక్రాంతి వేడుకలకు వన్నె చేకూర్చినవారమవుతామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వ్యవసాయానికి పండుగ శోభ సంతరించుకుందని దేశంలో మరెక్కడా లేని విధంగా వ్యవసాయానికి, రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసిన ఘనత నాటి

మిగతా 2 లో

# నాంపల్లిలో తప్పనున్న పార్కింగ్ తిప్పలు

తుది దశకు చేరుకున్న సంబంధిత పనులు

నెలరోజుల్లో అందుబాటులోకి మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్

హైదరాబాద్ నాంపల్లిలో వాహనదారులకు పార్కింగ్ తిప్పలు త్వరలో తప్పనున్నాయి. ఆ ప్రాంతంలో నిర్మిస్తున్న అధునాతన మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ మరో నెలరోజుల్లోనే అందుబాటులోకి రానుంది. దీనికి సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఫిబ్రవరి మొదటి వారంలోపు పూర్తి చేసేలా పనుల్లో వేగం పెంచారు.



హైదరాబాద్, జనవరి 13 (తీన్మార్ న్యూస్): ఈ పార్కింగ్ కాంప్లెక్స్ ను సీఎం రేవంత్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలుస్తోంది. కొద్ది రోజుల్లో ట్రయల్స్ కూడా చేయనున్నారు. ఇది అందుబాటులోకి వస్తే నాంపల్లి ప్రాంతంలో టూవీలర్, ఫోర్ వీలర్ పార్కింగ్ ఇక్కట్లు తప్పనున్నాయి. ముఖ్యంగా

మిగతా 2 లో

## హైదరాబాద్‌లో కలర్ ఫుల్‌గా కైట్ ఫెస్టివల్

మకర సంక్రాంతి సందర్భంగా కొనసాగుతున్న ఫెస్టివల్

పాల్గొన్న 19 దేశాలకు చెందిన 47 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లైయర్స్

హైదరాబాద్, జనవరి 13 (తీన్మార్ న్యూస్): మకర సంక్రాంతి సందర్భంగా హైదరాబాద్‌లో కలర్ ఫుల్‌గా కైట్ ఫెస్టివల్ కొనసాగుతోంది. యువత కైట్స్ ఎగురవేస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలోనూ

మిగతా 2 లో





02

# కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి సంబరాలు


వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్ర మోడీ హాజరు

## ఐపీఎల్ 2025 షెడ్యూల్ ప్రకటించిన బీసీసీఐ




02

మార్చి 21 నుంచి ప్రారంభం కానున్న సీజన్



02

## మొదటి రోజు మహాకుంభానికి 1.5 కోట్ల మంది భక్తులు

45 రోజుల గ్రాండ్ ఈవెంట్ కు ఏడు అంచెల భద్రతా ప్రణాళిక

# ఆఫర్ల పేరిట "సైబర్ కేటుగాళ్ల" కొత్త ఎత్తుగడలు



తెలంగాణ బ్యూరో, జనవరి 13 (తీన్మార్ న్యూస్): సంక్రాంతి పండగను ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. పండగ వేళ ఆఫర్ల పేరిట సైబర్ కేటుగాళ్ల కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. ఉచిత రీ ఛార్జులు, గిఫ్ట్‌లు అంటూ ఆశ చూపి బురిడి కొట్టిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజలకు సైబర్ క్రైమ్ పోలీసులు కీలక సూచనలు చేశారు. సంక్రాంతి బంపర్ ఆఫర్ల మాయలో పడొద్దని.. ఉచిత రీచార్జ్ అని వచ్చే మెసేజ్‌లను నమ్మొద్దని సూచించారు. లింక్ మరో 10 మందికి షేర్ చేస్తే ఫ్రీ రీచార్జ్ వస్తుందన్నది ఫేక్ అని పండుగ సీజన్‌ను క్యాష్ చేసుకుని సైబర్ నేరగాళ్లు బంపర్ ఆఫర్ అని ఊరించే ప్రకటనలు చేస్తే ఆశపడి ఆ లింక్ క్లిక్ చేయొద్దన్నారు. అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కితే అకౌంట్ ఖాళీ అవుతోందని చెప్పారు.



సైబర్ నేరగాళ్లు పంపిన లింక్ క్లిక్ చేస్తే ఫ్రీ రీఛార్జ్ రాదని మీ ఫోన్‌లలో మాల్వేర్ ఇన్ స్టాల్ అవుతోందని తెలిపారు. అత్యాశ పోయి సైబర్ మోసాలకు గురి అయ్యి పండుగ పూట బాధ పడొద్దని సూచించారు. గుర్తు తెలియని నెంబర్ల నుండి వచ్చే మేసేజులు, ఫోన్ల విషయంలో క్షణమాగి ఆలోచించి ఆ తర్వాత స్పందించదని చెప్పారు. ప్రస్తుతం పెరిగిపోయిన డిజిటల్ మోసాలపై ఆందోళన చెందకుండా, అప్రమత్తంగా ఉండండిన సూచించారు. గుర్తు తెలియని అనుమానిత నెంబర్ల నుండి ఫోన్లు, మేసేజులు వచ్చిన, సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 నంబరుకు కాల్ చేయండని సూచించారు. లేదంటే సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని చెప్పారు.

## ఐపీఎల్ 2025 షెడ్యూల్ ప్రకటించన బీసీసీఐ




న్యూ ఢిల్లీ, జనవరి 13 (తీన్మార్ న్యూస్): క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను బీసీసీఐ అధికారికంగా ప్రకటించింది. వచ్చే మార్చి 21వ తేదీ నుంచి సీజన్ ప్రారంభం కానుంది. మే 25వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరుగనుంది. వాస్తవానికి బీసీసీఐ ఎప్పుడైనా ఐపీఎల్ షెడ్యూల్‌ను చివరి నిమిషంలో విడుదల చేసేది. అయితే ఈసారి మాత్రం ఆ ఆనవాయితీకి బీసీసీఐ చెక్ పెట్టి రెండు నెలల ముందుగానే షెడ్యూల్ ప్రకటించింది. ఐపీఎల్ 18వ సీజన్ మార్చి 21న ప్రారంభం కానుండగా ఫైనల్ మ్యాచ్ మే 25న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ తేదీలకు సంబంధించి తుది సంప్రదింపులు జరుగుతున్నాయని బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా తెలిపారు. అలాగే ఛాంపియన్స్ ట్రోఫీకి ఆటగాళ్ల ఎంపికకు సంబంధించి సలహా సమావేశం 18-19 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## నాంపల్లిలో తప్పనున్న పార్కింగ్ తిప్పలు



మొదటి పేజీ తరువాయి

నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో జరిగే నుమాయిష్ లాంటి కార్యక్రమాలకు వచ్చే సందర్శకులు పార్కింగ్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే, ఏదైనా పబ్లిక్ మీటింగ్ జరిగినప్పుడు, ఇతర పనుల మీద ఆ ప్రాంతానికి వచ్చినప్పుడు కూడా వాహనదారులు పార్కింగ్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ సమస్యలన్నిటికీ ఈ పార్కింగ్ కాంప్లెక్స్ చెక్‌పెట్టనుంది. నాంపల్లి మెట్రో స్టేషన్ సమీపంలో హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్‌ఎమ్‌ఆర్‌ఎల్)కు ఉన్న అర ఎకరం స్థలంలో పీపీపీ పద్ధతిలో రూ.90 కోట్ల వ్యయంతో ఈ కాంప్లెక్స్ ను15 అంతస్తుల్లో నిర్మిస్తున్నారు. ఈ పార్కింగ్ కాంప్లెక్స్ కు 2018లోనే శంకుస్థాపన జరిగినా గత ప్రభుత్వ హయాంలో పనులు స్లోగా నడిచాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి ఇలాంటి పెండింగ్ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టడంతో పనులు ఊపందుకున్నాయి.

**తక్కువ స్థలంలో ఎక్కువ కార్లు పట్టేలా**

నాంపల్లిలో చేపట్టిన ఈ కంప్యూటరైజ్డ్ మల్టీ లెవల్ పార్కింగ్(ఎంఎల్పీ)ను ఢిల్లీకి చెందిన ప్రైవేట్ సంస్థ డెవలప్ చేస్తున్నది. దేశంలోనే జర్మన్ టెక్నాలజీతో నిర్మిస్తున్న తొలి మల్టీ లెవల్ పార్కింగ్ ఇదే కావడం విశేషం. ఇందులో మొత్తం 15 అంతస్తులు ఉండగా.. 10 అంతస్తుల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేస్తున్నారు. మిగతా ఐదు అంతస్తుల్లో రెండు సినిమా స్క్రీన్లతో ఒక థియేటర్, రెస్టారెంట్లు కూడా అందుబాటులోకి తెస్తున్నారు. మొత్తం1,44,400 చదరపు అడుగుల్లో భవన నిర్మాణం ఉండగా, అందులో 68 శాతం పార్కింగ్ కోసం, మిగతా 32 శాతం కమర్షియల్ అవసరాల కోసం వినియోగించనున్నారు. 68 శాతం స్థలంలో 250 కార్లు, 200 బైకులు పార్కింగ్ చేసే వీలుండేలా నిర్మించారు. చార్జీలు కారుకు గంటకు రూ. 30, బైకుకు గంటకు రూ. 10 చొప్పున వసూలు చేయనున్నట్టు సమాచారం. అయితే, ముంబై, ఇతర పలు ప్రధాన నగరాల్లోనూ మల్టీ లెవల్ పార్కింగ్‌లు ఉన్నా.. అక్కడ తరచూ సమస్యలు వస్తున్నాయి.

**నిమిషంలోనే పార్కింగ్.**

మల్టీ లెవల్ పార్కింగ్ కాంప్లెక్స్ లో బీ1, బీ2, బీ3 అండర్ గ్రౌండ్ అంతస్తులతోపాటు 5 నుంచి 11 అంతస్తుల వరకు పార్కింగ్ కోసం కేటాయించారు. మూడో అంతస్తులో రెండు స్క్రీన్‌లతో ఒక థియేటర్, రెస్టారెంట్లు ఇతర కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో పార్కింగ్ కు సంబంధించి నాలుగు ఎంట్రీ, ఎగ్జిట్ టెర్మినల్స్ ఉంటాయి. ఆ టెర్మినల్స్ వద్ద ఉన్న టర్న్ టేబుల్స్ పై వాహనాలను వదిలితే. లిఫ్టుల ద్వారా నిర్ణీత అంతస్తులోకి చేరుకుంటాయి. సైజును బట్టి తగిన స్లాట్లలో పార్కింగ్ చేస్తారు. పార్కింగ్ ప్రక్రియకు కేవలం ఒక్క నిమిషం మాత్రమే పట్టనుంది. కార్లను తిరిగి తీసుకోవడానికి టర్న్ టేబుల్స్ వద్దనున్న కార్డు రీడర్ల వద్ద స్మార్ట్ కార్డును స్వైప్ చేస్తే.. కారు నిర్ణీత టర్న్ టేబుల్ వద్దకు చేరుకుంటుంది. టర్న్‌టేబుల్ పై ఉన్న కారును రివర్స్ చేసే బాధ లేకుండా టర్న్ టేబుల్స్ వాహనాన్ని కావాల్సిన దిక్కుకు రొటేట్ చేస్తాయి. దీంతో పార్కింగ్ నుంచి కారును రెండు నిమిషాల్లోనే బయటకు తీసేందుకు వీలుకానుంది. ఇక పార్కింగ్ చార్జీలు చెల్లించేందుకు స్మార్ట్ కార్డులను ఉపయోగించాల్సి ఉంటుంది. రెగ్యులర్ గా పార్కింగ్ చేసేవారికి ఆర్ఎఫ్ఐడీ స్మార్ట్ కార్డులను జారీ చేస్తారు. ఈ కాంప్లెక్స్ నిర్మాణంలో మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టినట్టు చెప్తున్నారు.


## సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన ఎమ్మెల్యే హరీశ్‌రావు

సంగారెడ్డి జిల్లా, జనవరి 13 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఎన్నికల్లో డమ్మీ హామీలిచ్చినట్టు ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చావా..? అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు ప్రసంగించారు. భోగభాగ్యాలను అందించే భోగి పండుగ, కొత్తకాంతులను తెచ్చే సంక్రాంతి పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. రైతు ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ సర్కార్ రైతులను కుడి ఎడమలుగా దగా చేస్తోంది. అడుగడుగునా మోసం చేస్తోంది. రైతుల విషయంలో కాంగ్రెస్ పార్టీ మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు గడపదాటడం లేదు అని హరీశ్‌రావు తీవ్రంగా విమర్శించారు. రైతు రుణమాఫీ గురించి పాలమూరు జిల్లాలో రెండు నెలల కిందట సీఎం రేవంత్ రెడ్డి రూ. 2 వేల 750 కోట్ల రుణమాఫీ విడుదల చేసినట్టు చెక్ ఇచ్చారు. ఇవాల్టికి కూడా సంగారెడ్డికి డబ్బులు రాలేదు. ఇంతకుముందే మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లా రైతులతో మాట్లాడాను. ఎక్కడ కూడా ఒక్క రూపాయి డబ్బు పడలేదని రైతులు చెప్పారు. సీఎం ఇచ్చిన చెక్‌కు విలువ లేదా..? అసలు ఏమన్న గౌరవం ఉందా ఈ ప్రభుత్వానికి. నవంబర్ 30న చెక్ ఇచ్చారు.ఈ రోజుకు రైతుల అకౌంట్లలో డబ్బులు పడలేదు. నువ్వు ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చావా..? ఎన్నికల్లో డమ్మీ హామీలు ఇచ్చినట్టు..? నీవు ఇచ్చిన చెక్ ఎందుకు పాసైతలేదు. దీనిమీద స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. అధికారులు తప్పు చేస్తే చర్య తీసుకోండి. చెక్ బౌన్స్ అయిందా..? లేదా చెక్ దారి తప్పిపోయిందా..? ఎందుకు రైతుల అకౌంట్లలో డబ్బులు పడటం లేదు. అందరికీ రుణమాఫీ అని కొంతమందికే పరిమితం చేశారు. రూ. 2 లక్షల కంటే ఎక్కవ ఉన్న వారు అప్పులు తెచ్చి కడితే కూడా ఇప్పటికీ రుణమాఫీ కాలేదు. బోనస్ బోగస్‌గా మారింది. కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తానని దగా చేశారని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రైతు భరోసా రూ. 15 వేలు అని చెప్పి రూ. 12 వేలు ఇస్తూ దగా చేశారు. ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వమని చెప్పకనే చెబుతున్నారు. ఎన్నికలప్పుడు అరచేతిలో వైకుంఠం చూపి.. ఎన్నికలయ్యాక మొండి చేయి చూపిస్తున్నారు. సంక్రాంతి పండుగకు ఊరేళ్తే రైతులతో మాట్లాడి.. కాంగ్రెస్ సర్కార్ మోసాలను చెప్పండి. రుణమాఫీ బాధలు, బోనస్ మాటలు, పంటల బీమా గురించి మాట్లాడండి. కేసీఆర్ పాలనలో రైతులను కాపాడుకున్నారు.. రేవంత్ 13 నెలలో ఎలా మోసం చేశారో చెప్పండి రైతులకు. వాస్తవాలు ప్రజలకు తెలియాలి. రైతులను రేవంత్ రెడ్డి మోసం చేసిన తీరుపై చర్చ పెట్టండి. అయితే ఎగవేతలు.. లేదంటే కోతలు.. ఈ విధంగా రైతులకు తీవ్ర అన్యాయం చేశారు. రైతుల కష్టాలు తెలుసుకుని వారికి భరోసా ఇవ్వండి.. కాంగ్రెస్ మీద పోరాటానికి సన్నద్ధం కావాలి. ప్రభుత్వం మెడలు వంచి ఈ పథకాలను అమలు చేసేలా పోరాటం చేయాలని హరీశ్‌రావు పార్టీ కేడర్‌కు పిలుపునిచ్చారు.

## వెంకటాపూర్ ఓపెన్ కాస్ట్‌కు అనుకూలంగా సర్వే రిపోర్ట్స్

మొదటి పేజీ తరువాయి

వర్తింపచేసి 2021 డిసెంబర్‌లోనే తవ్వకాలు ప్రారంభించాలని మొదట భావించారు. అయితే రామప్ప దేవాలయానికి 2021 జూలై 25 యునెస్కో గుర్తింపు వచ్చింది. విదేశీ పర్యాటకుల సంఖ్య పెరిగే అవకాశం ఉండడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. దీంతో సింగరేణి ఆఫీసర్లు సర్వే పనులు ఆపేసి రైతులతో మీటింగ్‌లకు రద్దు చేసుకోవడమే కాకుండా నష్టపరిహారం డబ్బులు కూడా రిలీజ్ చేయలేదు.



**ఓపెన్ కాస్ట్‌కు అనుకూలంగా సర్వే రిపోర్ట్స్**

వెంకటాపూర్‌లో ఓపెన్ కాస్ట్ ఏర్పాటు చేయకుండా అభ్యంతరాలు రావడంతో సింగరేణి మూడేండ్లుగా వివిధ సంస్థలతో సర్వే చేయించింది. ఇక్కడ ఓపెన్ కాస్ట్ ఏర్పాటు చేసి బాంబ్ బ్లాస్టింగ్‌లు జరిపినా రామప్ప టెంపుల్‌తో పాటు చెరువుకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఐఐటీ మద్రాస్, ఎన్‌జీఆర్ఐ సర్వే బృందాలు చెప్పినట్లు సింగరేణి ఆఫీసర్లు చెబుతున్నారు. ప్రతి కిలోమీటర్‌కు ఒక స్టేషన్ ఏర్పాటు చేసి టెస్ట్‌లు చేశామని, ఐదు కిలోమీటర్ల వరకు ఎటువంటి తీవ్రత లేదని, సైంటిఫిక్ రీసెర్చ్ వైబ్రేషన్స్ జీరోగా వచ్చాయని అంటున్నారు. ఎన్ఐటీ సూరత్, ఐఐటీ మద్రాస్ ఇప్పటివరకు నాలుగు రకాల సైంటిఫిక్ స్టడీస్ చేసి బ్లాస్టింగ్ ఎఫెక్ట్ లేదని తేల్చిందన్నారు. ఎయిర్ పొల్యూషన్‌పై నాగ్‌పూర్‌కు చెందిన నేషనల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీరింగ్ బృందం ఇటీవల రీసెర్చ్ చేసిందన్నారు. రామప్ప టెంపుల్ 3.3 హెడ్జ్ ఫ్రీక్వెన్సీని తట్టుకుంటుందని, సింగరేణి ఓపెన్ కాస్ట్ బ్లాస్టింగ్ తీవ్రత ఓసీ నుంచి ఐదు కిలోమీటర్ల వరకు 0.01 హెడ్జ్‌గానే ఉన్నట్లు రీసెర్చ్‌లో తేలిందన్నారు. ప్రస్తుతం భూపాలపల్లి ఏరియాలో నడుస్తున్న కేటీకే ఓసీ -3కి ఆరు కిలోమీటర్ల దూరంలోనే ఘనపురం చెరువు, ఐదు కిలోమీటర్ల దూరంలో కోటగుళ్లు ఉన్నాయని, మూడేండ్లుగా ఓసీ నడుస్తున్నా ఎలాంటి కంప్లైంట్స్ లేవని సింగరేణి ఆఫీసర్లు చెబుతున్నారు.

**రామప్ప ఆలయంపై ఓపెన్ కాస్ట్ ముప్పు, విశ్లేషణ, ముఖ్య అంశాలు:**

సమస్య: ములుగు జిల్లాలోని రామప్ప ఆలయానికి సమీపంలో సింగరేణి సంస్థ ఓపెన్ కాస్ట్ ఏర్పాటు చేయాలని ప్రయత్నిస్తున్నది.

కారణాలు: ప్రాంతంలో అధిక మొత్తంలో బొగ్గు నిక్షేపాలు ఉన్నాయి.

ప్రభావం: ఓపెన్ కాస్ట్ వల్ల రామప్ప ఆలయం, పర్యావరణం, స్థానిక ప్రజలు ప్రభావితమయ్యే అవకాశం ఉంది.

వివాదం: సింగరేణి సంస్థ వివిధ అధ్యయనాలు చేయించి ఓపెన్ కాస్ట్ వల్ల ఎలాంటి ప్రభావం ఉండదని వాదిస్తున్నది. అయితే స్థానికులు మరియు పర్యావరణవేత్తలు ఈ నిర్ణయానికి వ్యతిరేకిస్తున్నారు.

విశ్లేషణ: యునెస్కో గుర్తింపు: రామప్ప ఆలయం ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందింది. కాబట్టి దీనిని సంరక్షించడం అత్యంత ముఖ్యం.

పర్యావరణ ప్రభావం: ఓపెన్ కాస్ట్ వల్ల వాయు కాలుష్యం, భూమి కూలిపోవడం, నీటి వనరులు కలుషితం కావడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

సాంస్కృతిక ప్రభావం: రామప్ప ఆలయం భారతీయ సంస్కృతికి ఒక ప్రతీక. ఓపెన్ కాస్ట్ వల్ల ఈ సంస్కృతికి నష్టం వాటిల్లే అవకాశం ఉంది.

స్థానిక ప్రజల జీవనం: ఓపెన్ కాస్ట్ వల్ల స్థానిక ప్రజల జీవనం ప్రభావితమై, వలసలు జరిగే అవకాశం ఉంది.

సింగరేణి వాదన: సింగరేణి సంస్థ చేయించిన అధ్యయనాల ప్రకారం ఓపెన్ కాస్ట్ వల్ల రామప్ప ఆలయానికి ఎలాంటి ప్రమాదం లేదని వాదిస్తున్నది. అయితే ఈ అధ్యయనాల నిష్పక్షతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**ముగింపు:**

రామప్ప ఆలయం వంటి ప్రపంచ వారసత్వ సంపదను కాపాడటం మనందరి బాధ్యత. ఓపెన్ కాస్ట్ ఏర్పాటుకు ముందు దీని ప్రభావాలను విస్తృతంగా అధ్యయనం చేయాలి. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని ఒక నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం, సింగరేణి సంస్థ, పర్యావరణవేత్తలు, స్థానిక ప్రజలు కలిసి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలి.

## మంత్రి పొంగులేటికి నిరసన సెగ

ఖమ్మం, జనవరి 13 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి నిరసన సెగ తగిలింది. అనర్హులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఎలా ఇచ్చారంటూ ఓ గిరిజన కుటుంబం మంత్రిని చుట్టుముట్టింది. ఈ ఘటన ఖమ్మం జిల్లాలోని సాక్షాత్తూ మంత్రి సొంత నియోజకవర్గమైన పాలేరులోనే చోటుచేసుకుంది. పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం దుబ్బతండాలో డబుల్ బెడ్ రూం ఇళ్లను సోమవారం ప్రారంభించిన మంత్రి పొంగులేటి వాటిని లబ్ధిదారులకు అందజేశారు. అయితే, ఇళ్ల ప్రారంభ కార్యక్రమంలో అర్హుల పేర్లు తొలగించడాన్ని, అనర్హుల పేర్లు జాబితాలో వెల్లడించారనే ఆరోపణలతో ఓ గిరిజన కుటుంబం వెంటనే మంత్రి ఎదుటే నిరసనకు దిగింది. అర్హుడినైన తనకు డబుల్ బెడ్ రూం ఇల్లు ఎందుకు ఇవ్వలేదంటూ అదే తండాకు చెందిన బోడా సేవా, అతడి తల్లి, భార్య అక్కడే ఆందోళన చేపట్టారు. అర్హుల జాబితాలో నిన్న (ఆదివారం) తన పేరును ప్రకటించిన అధికారులు.. ఇవ్వాళ (సోమవారం) ఇళ్ల ప్రారంభోత్సవం నాటికి జాబితా నుంచి తన పేరును ఎందుకు తొలగించారంటూ ప్రశ్నించారు. వెంటనే మంత్రి పొంగులేటిని ఆ మహిళలు చుట్టుముట్టారు.





## తెలంగాణలో తగ్గుముఖం పట్టిన ఉష్ణోగ్రతలు

**రానున్న మూడురోజులు ఇదే పరిస్థితి**

**ఉదయం పుట పొగమంచు ఎక్కువగా ఉండే అవకాశం**

తెలంగాణ బ్యూరో, జనవరి 13 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ లో కారు మబ్బులు కమ్ముకున్నాయి. సోమవారం ఉదయం ఆకాశంలో మబ్బులు కమ్ముకోవడంతో తెల్లవారినా కూడా చీకటిగానే ఉంది. ఇదిలా ఉండగా హైదరాబాద్ తో పాటు తెలంగాణలోని పలు చోట్ల ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. రానున్న మూడురోజులు ఇదే పరిస్థితి ఉంటుందని ఉదయం పుట పొగమంచు ఎక్కువగా ఉండే అవకాశం ఉందని తెలిపింది వాతావరణ శాఖ. ఆదివారం హైదరాబాద్ లో కనిష్ఠంగా 15 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైనట్లు తెలిపింది వాతావరణ శాఖ. తెలంగాణలోని పలు జిల్లాలో ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ నమోదయ్యాయని రానున్న మూడు రోజుల్లో వివిధ ప్రాంతాల్లో 11 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది వాతావరణ శాఖ. ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాలు, మెదక్, నిర్మల్, సంగారెడ్డి, వికారాబాద్‌లలో ఈ ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది వాతావరణ శాఖ. హైదరాబాద్ లో చార్మినార్, ఖైరతాబాద్, కూకట్‌పల్లి, ఎల్‌బీ నగర్, సికింద్రాబాద్, శేరిలింగంపల్లి వంటి ప్రాంతాల్లో ఉదయం పూట పొగమంచు ఉండే అవకాశం ఉందని తెలిపింది వాతావరణ శాఖ. ఈ క్రమంలో హైదరాబాద్ వాసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పొగమంచు ఉండే సమయంలో వాహనదారులు జాగ్రత్త వహించాలని సూచించింది వాతావరణ శాఖ.

## పోడు భూములకూ.. రైతు భరోసా

హైదరాబాద్, జనవరి 13 (తీన్మార్ న్యూస్): పోడు భూములకూ (ఆర్ వోఎఫ్ఆర్ పట్టాలు) రైతు భరోసా ఇవ్వాలని సర్కారు నిర్ణయించింది. పంట వేసినా వేయకున్నా సాగు యోగ్యమైన భూములకు రైతు భరోసా పేరుతో రైతాంగానికి పెట్టుబడి సాయం కింద ఏటా ఎకరానికి రూ.12 వేలు ఇవ్వనున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్ర సర్కారు ఈ పథకం కోసం ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ తాజాగా ఉత్తర్వులు (తెలుగులోనూ) జారీ చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి, ఆహార భద్రత కల్పించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జనవరి 26 నుంచి సర్కారు అమలు చేయనున్నది. సాగు యోగ్యత లేని భూముల గుర్తింపునకు ఫీల్డ్ వెరిఫికేషన్ టీమ్స్ సాగు యోగ్యత లేని భూములను గుర్తించేందుకు ఫీల్డ్ వెరిఫికేషన్ టీమ్‌లను రంగంలోకి దించుతున్నారు. పంచాయతీరాజ్, మండల రెవెన్యూ, అగ్రికల్చర్ అధికారుల సారథ్యంలో సాగు యోగ్యంలో లేని భూముల గుర్తింపు ప్రక్రియను చేపట్టనున్నారు. పంచాయతీ సెక్రటరీ, ఏవోలు, ఆర్ఐ లు ఫీల్డ్ వెరిఫికేషన్ టీమ్ లీడర్స్‌గా ఉంటారు. ఫీల్డ్ వెరిఫికేషన్ టీమ్‌లో రెవెన్యూ విలేజ్ అసిస్టెంట్, జీపీఎస్, ఫీల్డ్ అసిస్టెంట్, ఆర్పీ, ఏఈవోలు సభ్యులుగా ఉంటారు. జిల్లా కలెక్టర్ సారథ్యంలోని డీఏవోలు, ఎంపీడీవోలు తదితర ఉన్నతాధికారులు ఈ టీమ్‌లను పర్యవేక్షిస్తారు.

ఇలా గుర్తిస్తారు. ఫీల్డ్ వెరిఫికేషన్ టీమ్‌లు విలేజ్‌లో ఎక్కడెక్కడ నాన్ అగ్రికల్చర్ ల్యాండ్‌లు ఉన్నాయో గుర్తిస్తాయి. ప్రతి గ్రామంలో వ్యవసాయ విస్తరణాధికారి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు బృందంగా సర్వే చేస్తారు. ఆయా గ్రామాల్లోని ఆర్వోఆర్, పట్టాదారు పాస్‌పుస్తకాల జాబితాను పరిశీలిస్తారు. భూ భారతి పోర్టల్ నుంచి జాబితా, విలేజ్ మ్యాప్, గూగుల్ మ్యాప్‌ల ఆధారంగా పర్యవేక్షించి, వ్యవసాయ యోగ్యంకాని భూముల జాబితాను రూపొందిస్తారు. దాని ఆధారంగా తహసీల్దారు, వ్యవసాయాధికారులు సంయుక్తంగా జాబితాలోని సర్వే నంబర్లలో ఉన్న భూములను పరిశీలించి, వ్యవసాయ యోగ్యం కాని వాటిని గుర్తిస్తారు. ఆ భూముల జాబితాను గ్రామసభల్లో ప్రదర్శించి, చదివి వినిపించి, చర్చించిన అనంతరం ఆమోదం తీసుకుంటారు. అభ్యంతరాలు ఉంటే వాటిని పరిశీలిస్తారు. అనంతరం గ్రామాలవారీగా వ్యవసాయ యోగ్యంకాని భూముల పట్టికను పోర్టల్‌లో సంబంధిత అధికారి నమోదు చేసి, డిజిటల్ సంతకం చేస్తారు. ఈ నెల 16 నుంచి 19 వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టనున్నారు. 25న ఈ జాబితాలను జిల్లాలవారీగా రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తారు. వాటి ఆధారంగా వ్యవసాయ యోగ్యం కాని భూములను తొలగించి మిగిలిన భూముల జాబితా ఆధారంగా పట్టాదారులకు రైతు భరోసా సాయాన్ని ప్రభుత్వం జనవరి 26న విడుదల చేస్తుంది.

## మొదటి రోజు మహాకుంభానికి 1.5 కోట్ల మంది భక్తులు

న్యూ ఢిల్లీ, జనవరి 13 (తీన్మార్ న్యూస్): ప్రయాగ్‌రాజ్‌లో మహాకుంభం మొదటి రోజు పౌష్ పూర్ణిమ సందర్భంగా ఒక కోటి 50 లక్షల మంది భక్తులు మరియు సందర్శకులు సోమవారం పవిత్ర స్నానాలు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక సమ్మేళనం, మహాకుంభ్‌లో, ప్రయాగ్‌రాజ్‌లో భక్తులకు స్వాగతం పలికేందుకు హెలికాప్టర్‌ల నుండి పూల రేకులు కురిపించాయి. గంగా, యమునా మరియు పౌరాణిక నది సరస్వతి సంగమం అయిన త్రివేణి సంగమంలోని వివిధ ఘాట్‌లలో భక్తులు పుణ్యస్నానాలు చేస్తున్నారు. ఈవెంట్ సురక్షితంగా, సురక్షితంగా మరియు చిరస్మరణీయంగా ఉండేలా ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసిందని మా ప్రతినిధి నివేదించారు. 45 రోజుల గ్రాండ్ ఈవెంట్ కోసం ఏడు అంచెల భద్రతా ప్రణాళిక ఉంది. భద్రత, బందోబస్తు కోసం 50 వేల మంది పోలీసులను మోహరించారు. దాదాపు 2800 సీసీటీవీ మరియు %ూ×%-ఎనేబుల్డ్ కెమెరాలతో మహాకుంభ్ నగర్‌ని పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదేశాల మేరకు ఏడీజీ భాను భాస్కర్, డీఐజీ రాజేష్ ద్వివేదీ సహా ఉన్నతాధికారులు సోమవారం జాతర ప్రాంతమంతా సందర్శించి భద్రతను కట్టుదిట్టం చేశారు. రెండు వేల గంగా సేవాదూత్‌లు నదులు, ఘాట్‌ల పరిశుభ్రతకు భరోసా కల్పిస్తున్నాయి. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి వరకు ఈ మహోత్సవం కొనసాగనుంది. 144 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే జరిగే అరుదైన ఖగోళ అమరిక ఈ సంవత్సరం మహా కుంభ్ ప్రత్యేకతను జోడిస్తుంది.

## కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి సంబరాలు

న్యూ ఢిల్లీ, జనవరి 13 (తీన్మార్ న్యూస్): ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. సోమవారం సాయంత్రం నిర్వహించిన వేడుకలకు ప్రధాని నరేంద్ర మోడీ) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్రమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, తెలంగాణ ఎంపీలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, డీకే అరుణ, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్, మాజీ కేంద్ర మంత్రి మెగాస్టార్ చిరంజీవితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, సినీ, రాజకీయ ప్రముఖులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

## హైదరాబాద్‌లో కలర్ ఫుల్‌గా కైట్ ఫెస్టివల్

కైట్ అంట్ స్వీట్ ఫెస్టివల్ జరిగింది. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే ఈ ఫెస్టివల్‌లో 19 దేశాలకు చెందిన 47 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లైయర్స్ పాల్గొన్నారు. వివిధ రూపాల్లో ఉన్న పతంగులకు ఎగురవేసి సందడి చేశారు. స్పైడ్ మేన్, స్నేక్స్, బర్డ్స్ రూపాల్లో ఉన్న పతంగులు స్పెషల్ ఎట్రాక్షన్‌గా నిలిచాయి. మూడు రోజుల పాటు భాగ్య నగరవాసులను ఈ కైట్స్ కనువిందు చేయనున్నాయి. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో ఆకాశంలో పతంగుల జాతర కనిపిస్తోంది. ఫెస్టివల్‌లో పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఎటు చూసినా రంగు రంగుల కైట్స్ కనువిందు చేస్తున్నాయి. ఏ బిల్డింగ్‌పై చూసినా పిల్లలు పతంగులు ఎగువేస్తూ కనిపిస్తున్నారు. అరుపులు, కేకలతో కైట్ ఫెస్టివల్ శిబిరాలు దద్దరిల్లిపోతున్నాయి. కొన్ని చోట్ల పరిమిత సౌండ్స్‌తో డీజేలు పెట్టి సినిమా పాటలకు డ్యాన్సులు వేస్తున్నారు.

## బీఆర్ఎస్ పాలనలో వ్యవసాయానికి పండుగ శోభ సంతరించుకుంది

బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. సోమవారం రాష్ట్ర ప్రజలకు ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి రైతులకు, వ్యవసాయానికి ప్రత్యేకమైన పండుగ అని పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వ్యవసాయానికి పండుగ శోభ సంతరించుకుందన్నారు. రైతన్నల జీవితాల్లో వెలుగులు కొనసాగాలంటూ ప్రకృతిమాతను ఈ సందర్భంగా ప్రార్థించారు.

**దండగ అన్న వ్యవసాయాన్ని పండగలా మార్చాం:**

ఉమ్మడి రాష్ట్రంలో దండుగన్న తెలంగాణ వ్యవసాయం బీఆర్ఎస్ హయాంలో పండుగలా మారిందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాల అభివృద్ధి, రైతు సంక్షేమమే తొలి ప్రాధాన్యతగా నాడు అమలు చేసిన కార్యాచరణ పదేళ్ల అనతికాలంలో సత్ఫలితాలనిచ్చిందని అందులో భాగంగా 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తు, ప్రాజెక్టులు, కాల్వల ద్వారా సాగునీరు, పంటలకు పెట్టుబడిగా రైతుబంధు, రైతు కుటుంబాలకు భరోసాగా రైతు బీమా వంటి పథకాలను పటిష్టంగా అమలు చేశామని కేసీఆర్ తెలిపారు. తద్వారా సాధించిన వ్యవసాయ ప్రగతి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రశంసలు పొందిందని, దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలిచిందని గుర్తుచేశారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# విస్తరణ కోసం సామ్రాజ్యవాదం పాట్లు!

తన ప్రభావాన్ని, తన పెత్తనం కింద ఉండే భూభాగాన్ని సైతం విస్తరించుకోడానికి ద్రవ్య పెట్టుబడి అనివార్యంగా తీవ్రంగా పాటు పడుతుంది" అని లెనిన్ తన ప్రసిద్ధ గ్రంథం "సామ్రాజ్యవాదం–పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ"లో పేర్కొన్నారు. సామ్రాజ్య వాద దేశాలు వాటిలో అవి తీవ్ర శత్రుత్వంతో తలపడుతున్న కాలంలో లెనిన్ ఈ గ్రంథాన్ని రాశారు. ఆ కాలంలో ప్రత్యర్థులుగా ఉన్న ఆ యా దేశాల ద్రవ్య పెట్టుబడులు అప్పటికే ప్రపంచాన్ని తమ నడుమ పంచుకుని వున్నందున ఇక విస్తరించడానికి అదనంగా మిగిలిన జాగా అంటూ ఏదీ లేకపోయింది. అందుచేత తమ తమ పెత్తనాల కింద ఉన్న ప్రాంతాలను మళ్ళీ మరోసారి పునర్విభజన చేసుకోవడం మినహా వారికి వేరే దారి లేకపోయింది. అందుకు పరస్పరం యుద్ధాలలో తలపడడం తప్ప వేరే పద్ధతి లేకుండా పోయిం ది. ఐతే ఆ యుద్ధాలు సామ్రాజ్యవాదం మొత్తంగా బలహీన పడడానికే దారి తీశాయి. అంతేకాక, సామ్రాజ్యవాద పెత్తనం నుండి విడిపోయి విప్లవాల ద్వారా సోషలిస్టు దేశాలు ఏర్పడడానికి, ఆ సోషలిస్టు దేశాల మద్దతుతో అనేక వలస దేశాలు సామ్రాజ్యవాదుల ఆధిపత్యం నుంచి బైట పడడానికి కూడా ఆ పరిస్థితులు దారి తీశాయి. అనంతర కాలంలో పెట్టుబడి కేంద్రీకరణ కొనసాగింది. అంతేగాక అది బలపడింది. ఆ శక్తితోనే ద్రవ్య పెట్టుబడి ఇప్పుడు సామ్రాజ్యవాదుల నడుమ ఉండే వైరుధ్యాన్ని అదుపు చేయగలుగుతోంది. అక్కడితో ఆగకుండా ఇప్పుడు యావత్తు ప్రపంచమూ తన స్వైర విహారానికి దాసోహం అనాలనే వైఖరి తీసుకుంది. ఈ నేపథ్యంలో ఐక్యంగా వ్యవహరిస్తున్న సామ్రాజ్యవాద శిబిరం ఒకప్పుడు తన పెత్తనం కింద ఉన్న భూభాగాల్లో మళ్ళీ పెత్తనం చెలాయించడానికి తయారౌతోంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి, సామ్రాజ్యవాదం తమ లక్ష్యాలను నెరవేర్చుకోడానికి రెండు మార్గాలను అనుసరిస్తున్నాయి. మొదటిది: ప్రపంచం మొత్తం మీద నయా ఉదారవాద ఆర్థిక వ్యవస్థను బలవంతంగా రుద్దడం. ఈ విధానాలు వలస విముక్తి అనంతరం ఆ యా దేశాలు సాధించిన పురోగతిని దెబ్బ తీస్తాయి. రెండవది: ఈ మొదటి ప్రయత్నం పని చేయని చోట్ల యుద్ధాలను పురికొల్పడం. నయా ఉదారవాద వ్యవస్థ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గాన్ని బలహీన పరచింది. తన ఉత్పత్తి కార్యకలాపాలనన్నింటినీ తక్కువ వేతనాలకే పని చేసే కార్మికులుండే మూడవ ప్రపంచ దేశాలకు తరలించుకు పోతానని బెదిరిస్తూ అది అభివృద్ధి చెందిన దేశాల కార్మిక వర్గాన్ని బెదిరిస్తోంది. ఆ విధంగా అక్కడ వేతనాలను పెరగనివ్వకుండా స్తంభింపజేసింది. ఉత్పత్తి కార్యకలాపాలు తరలివచ్చిన మూడవ ప్రపంచ దేశాలలో సైతం కార్మికుల నిజ వేతనాలలో పెరుగుదల ఏమీ లేదు. అక్కడ నిరుద్యోగం ఏ మాత్రమూ తగ్గకపోవడమే దీనికి కారణం. వేతనాలలో ప్రపంచం మొత్తం మీద ఎక్కడా పెరుగుదల లేకపోవడంతో బాటు శ్రామిక ఉత్పాదకత బాగా పెరిగింది. దాని ఫలితంగా ఆర్థిక సంపదలో పెట్టుబడిదారుల వాటా బాగా పెరిగింది. ముఖ్యంగా సంపన్న దేశాల వాటా బాగా పెరిగింది. ఆర్థిక అసమానతలు వేగంగా పెరిగిపోయాయి. దానితోబాటు శ్రామికుల వేతనాలలో పెరుగుదల లేని కారణంగా వారిలో అత్యధికులు, ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాల శ్రామికులు పోషకాహార లేమితో బాధ పడుతున్నారు. మరోపక్క సంపన్నుల వద్ద పోగుబడే సంపద ఎంత పెరిగినా, వారి వినిమయం ఆ మేరకు పెరగదు. కనుక సమాజంలో అధికోత్పత్తి సమస్య ముందుకొచ్చింది (అధికోత్పత్తి అంటే ఉత్పత్తి అయ్యే సరుకుల పరిమాణం పెరగడం అని మాత్రమే అనుకోరాదు. ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉత్పత్తి ఉంటే అది అధికోత్పత్తి అవుతుంది. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఉత్పత్తి అయ్యే సంపద ఇదివరకటి స్థాయిలోనే ఉన్నా అది అధికోత్పత్తి అవుతుంది. ఈ అధికోత్పత్తి సమస్యను పరిష్కరించడానికి కీన్స్ సూచించిన మార్గం ప్రభుత్వ వ్యయాన్ని పెంచడం. ఆ మార్గం ప్రస్తుత నయా ఉదారవాద వ్యవస్థలో అమలు చేయడం ప్రభుత్వాలకి సాధ్యం కాదు. ప్రభుత్వ వ్యయాన్ని పెంచి దేశంలో డిమాండ్‌ను బలపరచడానికి రెండు మార్గాలు ఉన్నాయి. మొదటిది ద్రవ్య లోటును బాగా పెంచి రుణాలు తెచ్చి దానిని ఖర్చు చేయడం. రెండవది సంపన్నుల మీద అధికంగా పన్నులు వేసి ఆ ధనం ఖర్చు చేయడం. ఈ రెండు మార్గాలూ నయా ఉదారవాదానికి అంగీకారం కాదు. దానిని కాదని ఏ దేశమైనా ముందుడుగు వేస్తే వెంటనే ఆ దేశం నుండి అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఒక్కపాటున తరలిపోతుంది. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో పడుతుంది. అందుచేత ప్రతీ దేశమూ దాని నిబంధనలకు తలొగ్గి వ్యవహరిస్తున్నది. నయా ఉదారవాద పెట్టుబడిదారీ వ్యవస్థలో అనివార్యంగా తలెత్తిన ఈ అధికోత్పత్తి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఆర్థిక మాంద్యంలోకి నెడుతోంది. ఇదే సమయంలో నయా ఫాసిజం ఉవ్వెత్తున ముందుకొస్తోంది. ఈ నయా ఫాసిస్టు శక్తులతో కార్పొరేట్లు జత కట్టడానికి అనుకూలంగా ఉంటాయి. ఎందుకంటే నయా ఫాసిజం ప్రజానీకపు దృష్టిని ప్రస్తుత ఆర్థిక దోపిడీ నుంచి పక్కకు మళ్ళించగలిగే శక్తి కలిగివుంది. నయా ఫాసిస్టులు ప్రజల ముందు వారి నిత్య జీవితపు భౌతిక పరిస్థితుల గురించి కాక, ఆ ప్రజల్లోని ఏవో కొన్ని మైనారిటీ సమూహాలపై (అవి మత పరంగా కాని, జాతి పరంగా గాని మైనారిటీలు కావచ్చు) విద్వేషాన్ని రెచ్చగొట్టి వారిని పరాయివారిగా చిత్రిస్తుంది. కొన్ని దేశాలలో నయా ఫాసిస్టు శక్తులు అధికారాన్ని చేజిక్కించుకున్నాయి. మరికొన్ని దేశాలలో అధికారం కోసం అర్రులు చాస్తున్నాయి. ఉదారవాద ప్రజాస్వామ్య వ్యవస్థల్లో నయా ఫాసిస్టు శక్తులు అధికారాన్ని పూర్తిగా చేజిక్కించుకోడానికి సాపేక్షంగా కొంత సమయం పట్టవచ్చు. ఈ నయా ఫాసిస్టు శక్తులు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఆ యా దేశాలలో అధికోత్పత్తి సమస్య పరిష్కారం కాదు. ఆ దేశ ఆర్థిక వ్యవస్థ నయా ఉదారవాద చట్రం లోపలే నడుస్తూ వుంటుంది. అందుచేత అక్కడ ప్రభుత్వ వ్యయం పెంచి అధికోత్పత్తి సమస్యను పరిష్కరించడం ఆ నయా ఫాసిస్టు ప్రభుత్వాలకి కూడా సాధ్యం కాదు. ఆ యా దేశాల ప్రభుత్వాలు ఆర్థిక మాంద్యం సమస్యని పరిష్కరించడంలో విఫలం అయినందువల్ల అక్కడ నయా ఫాసిస్టు శక్తులు బలపడితే దానికి సామ్రాజ్యవాదాన్ని ఎలా బాధ్యుల్ని చేస్తారు మీరు? అని కొందరు అడగవచ్చు. సమాధానం ఒక్కటే. ఆర్థిక మాంద్యం నుండి బైట పడాలంటే ఏ దేశమైనా నయా ఉదారవాద చట్రం పట్టునుండి బైట పడాలి. అలా బైట పడేందుకు ఏ దేశమైనా ప్రయత్నిస్తే వెంటనే సామ్రాజ్యవాద దేశాలు, మరీ ముఖ్యంగా అమెరికా ఆ దేశం మీద ఆంక్షలు విధిస్తాయి. ఆ విధంగా సామ్రాజ్యవాదం తన గతకాలపు పెత్తనాన్ని తిరిగి సాధించడానికి చేస్తున్న ప్రయత్నాలు ప్రపంచమంతటా ప్రజానీకాన్ని తీవ్ర దారిద్ర్యంలోకి, కడగండ్లలోకి నెట్టడమే కాకుండా నయా ఫాసిస్టు శక్తులు బలపడడానికి సైతం ఊతం ఇస్తున్నాయి. ఇక సామ్రాజ్యవాదం అనుసరించే రెండో మార్గం యుద్ధాలను పురికొల్పడం.

# క్రీడలతో నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవచ్చు: నర్వ ఎస్సై కుర్మయ్య



నర్వ జనవరి 13 తీన్మార్ న్యూస్:-యువకులు క్రీడలు ఆడటం వల్ల శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని మరియు చిన్నతనం నుండి నాయకత్వ లక్షణాలను పెంపొందించు కోవచ్చని నర్వ ఎస్సై కుర్మయ్య తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నర్వ మండలంలోని పాతర్ చెడు గ్రామంలో గ్రామ యువకులు ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నర్వ ఎస్సై కుర్మయ్య ముఖ్య అతిథులుగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులకు డ్రెస్ కోర్డ్ టీ షర్టులను అందించి క్రీడాకారులను పరిచయం చేసుకుని కొద్దిసేపు బ్యాటింగ్, బౌలింగ్ చేసి అందరినీ ఉల్లాసపరిచారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... యువత పండుగ రోజు అందరూ కలిసిమెలిసి క్రీడలు ఆడడం వల్ల ఎంతో ఆనందంగా ఉంటుంది. క్రీడలతో శారీరక దారు ఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. యువకులు, విద్యార్థులు చిన్నతనం నుండే క్రీడలపై మక్కువ చూపాలని తెలిపారు. ఆటలో గెలుపోటములు సహజమని ఓడిపోయిన వారు బాధపడకుండా మళ్ళీ ప్రయత్నించి గెలవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో గ్రామ యువకులు మహేష్, కర్ణకర్ రెడ్డి, రాజు గౌడ్, పిటి మాస్టర్, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సై సురేష్ ను అభినందించిన ఐజి రమేష్ రెడ్డి



అమరచింత జనవరి 13 తీన్మార్ న్యూస్:-వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో గత డిసెంబర్ నెలలో స్థానిక యూనియన్ బ్యాంకు లో దొంగతనం అమరచింత పోలీస్ శాఖ సిబ్బంది తమదైన శైలిలో ప్రతిభను కనబరిచి దొంగలను పట్టుకున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రఐజి రమేష్ రెడ్డి సోమవారం రోజు అమరచింత ఎస్సై సురేష్ ను మరియు అమరచింత పోలీస్ శాఖ సిబ్బందిని వారు అభినందించారు. ప్రజల భద్రత పరిరక్షణకు పోలీస్ శాఖ ఎంతగానో కృషి చేస్తుందని వారి సేవలను ఐజి రమేష్ రెడ్డి కొనియాడారు. అమరచింత పోలీస్ శాఖ వారికి నగదు బహుమతిని అందజేశారు.

# ఆత్మకూరులో రేషన్ బియ్యం పట్టివేత కేసు నమోదు



ఆత్మకూర్ జనవరి 13 తీన్మార్ న్యూస్:-గత రెండు రోజుల క్రితం వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణ కేంద్రంలోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర 11వ తేదీ నాడు రెండు గంటల 30 నిమిషాలకు ఒక బులెరో వాహనం Ts 32 T- 3489 లో 18 రేషన్ బియ్యం బస్తాలను మదనాపురం వైపు తరలిస్తూ పట్టుబడిన వాహనం యొక్క డ్రైవర్ సందు నరేందర్ మరియు మదనపురం ఎరుకలి వెంకటేష్ లపై కేసు నమోదు చేయడం జరిగిందని. ఎనిమిది క్వింటాల రేషన్ బియ్యం కలవు వీటి విలువ 16 వేల రూపాయలు ఉంటాయని ఆత్మకూరు మండల సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆత్మకూర్ ఎస్సై నరేందర్ ఒక ప్రకటన లో తెలిపారు

# రోడ్డు, పార్కింగ్ స్థలాలు పరిశీలించిన సీఐ చరమందరాజు






సూర్యాపేట, జనవరి 13 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా జాన్ పహాడ్ దర్గాలో ఈ నెల 24 నుండి జరగబోయే ఉర్సు ఉత్సవాలలో ట్రాఫిక్ కు అంతరాయం కల్గించకుండా ప్రజలు సహకరించాలని హుజుర్నగర్ సిఐ చరమందరాజు కోరారు. ఈ మేరకు సోమవారం జాన్ పహాడ్ దర్గా వద్ద నేరేడుచర్ల నుండి జాన్ పహాడ్ దర్గా రోడ్డు, మరియు దామచర్ల నుండి జాన్ పహాడ్ దర్గా వరకు వాహనాలు వచ్చే మార్గంలో పార్కింగ్ ఏరియాను పరిశీలించి, పార్కింగ్ స్థలాలు ఇచ్చే రైతులతో వారు మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ కులమతాలకతీతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకునే జాన్ పాక్ షహీద్ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం లేకుండా దర్గాకు వచ్చే భక్తులకు సౌకర్యం కల్పించడానికి అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవీడు ఎస్ఐ లక్ష్మీ నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు, మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, జిల్లా నాయకులు మోతిలాల్ నాయక్,వక్ఫ్ బోర్డ్ ఇన్స్పెక్టర్ మహుమూద్, దర్గా ముజావరి సయ్యద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ, జనవరి 13 (తీన్మార్ న్యూస్): వడ్డేపల్లి ఇంటి వద్ద సోమవారం రోజున పార్టీ బీమా చెక్కును కార్యకర్త కుటుంబానికి అందజేశారు. కార్యకర్తలను, వారి కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హసన్‌పర్తి మండలం బైరాన్‌పల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ ములకలపల్లి కుమారస్వామి ఇటీవల మరణించారు. కాగా పార్టీ సభ్యత్వ బీమా చెక్కు రెండు లక్షలు రాగా దాస్యం వినయ్ భాస్కర్ వడ్డేపల్లి ఇంటి వద్ద సోమవారం రోజున చెక్కును బాధిత కుటుంబసభ్యులు (కుమారస్వామి భార్య సవితకు ) అందజేశారు. పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. పార్టీకి బలం కార్యకర్తలే అని, పార్టీని కష్టకాలంలో అంటిపెట్టుకొని ఉన్న వారికి మంచి రోజులు వస్తామని అన్నారు. పార్టీ కార్యకర్తల కష్టసుఖాలు తెలిసే ప్రమాద బీమా సౌకర్యాన్ని ఉచితంగా కల్పించిందని వివరించారు. కార్యక్రమంలో బైరాన్‌పల్లి గ్రామ మాజీ సర్పంచ్ కుందూరు సాంబ రెడ్డి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైరి మధుకర్ రెడ్డి , పీఏసీఎస్ మల్లారెడ్డి పల్లె సొసైటీ వైస్ చైర్మన్ ములకలపల్లి జయశంకర్, గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు గోగుల శ్రీనివాస్, టీఆర్ఎస్వీ నాయకులు జట్టి రాజేందర్, నాయకులు పిడుగు రాజేందర్, యాదగిరి, శివకుమార్, యాకుబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.












# ఇసుక రవాణాలో వసూళ్ల దందా?



హిందూపురం: హిందూపురం సమీపంలోని పెన్నానదిలో ఇసుక వసూళ్ల దందా కొనసాగుతోంది. స్థానికంగా ఉన్న కొంతమంది నది, నదీ తీర ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకొని ఇక్కడి నుంచి ఇసుక తరలిస్తే తమకు కప్పం కట్టాల్సిందేనని ఎద్దుల బండి నుంచి రూ.200, ట్రాక్టర్‌లలో ఇసుక తరలిస్తే రూ.500 వసూలు చేస్తున్నారు. రెండు నెలల నుంచి ఈ వసూళ్ల దందా నిరాటకంగా కొనసాగుతోంది. సూగూరు, పోచనపల్లి, సంజీవరాయనపల్లి గ్రామాలు పట్టణానికి సమీపంలో ఉన్నాయి. ఈ గ్రామాలకు పెన్నానది దగ్గరగా ఉండటంతో కొందరు దీన్ని అవకాశంగా చేసుకొని పెద్దఎత్తున సొమ్ము చేసుకొంటున్నారు. పట్టణంలో ప్రైవేట్ ఇళ్ల నిర్మాణాలు, ఇతర కార్యక్రమా లు జరుగుతుండటంతో ఇసుకకు అధిక డిమాండ్ ఉంది. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో రహస్యంగా ఇసుక డంప్‌లు కూడా ఏర్పాటు చేసుకొన్నారు. ఇలా రెండు మాసాల వ్యవధిలోనే ఒక్కొక్కరు రూ.లక్షలు వసూలు చేసి సొమ్ముచేసుకొంటున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. అధికారులు సత్వర చర్యలు తీసుకొని దీనిని కట్టడి చేయకపోతే పెన్నానదిలోని ఇసుక పూర్తిస్థాయిలో తరలిపోయే అవకాశాలు లేకపోలేదు. ఈ విషయంపై డీఎస్పీ మహేశ్‌ను వివరణ కోరగా దృష్టి సారించి అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపై చర్యలు తీసుకొంటామన్నారు.

# నిరుపేదలకు సర్వర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది

## సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు-మృతురాలి కుటుంబానికి చేయూత

ములుగు, జనవరి 13 (తీన్మార్ న్యూస్): నిరుపేద బాధిత కుటుంబాలకు సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఎల్లవేళల అండగా ఉంటుందని సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు అన్నారు. ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి చెందిన రేణుకుంట్ల దేవక్క ఇటీవలే అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు సోమవారం వెళ్ళి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందించారు. బాధితులకు ఆపద సమయంలో సర్వర్‌చారిటబుల్ ట్రస్టు & ఫౌండేషన్ ఆసరాగా ఉంటుందని వారు అన్నారు,ఈ కార్యక్రమంలో సర్వర్ చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్



సభ్యులు మామిడిపెల్లి రమేష్, లావుడ్య సుక్రాం,చంటి అనిల్, అజీజ్ పాషా,మహేష్, శ్రీమాన్, నగేష్, రాజేష్, శ్రీకాంత్,తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి జిల్లాలో కల్తీతో విక్రయాలు



అనంతపురం:ఉమ్మడి అనంతపురం జిల్లాలో కల్తీ కల్లు ఏరులై పారుతోంది. సహజసిద్ధంగా చెట్ల నుంచి తీసిన కల్లు పది శాతం అవసరాలను తీర్చడం లేదు. వ్యవసాయ క్షేత్రాలు, రహస్య ప్రదేశాల్లో హానికర రసాయనాలతో తయారు చేస్తున్నారు. చాలా మంది కల్తీ కల్లుకు అలవాటు పడి.. రోజూ దాన్ని తాగకుండా ఉండలేని స్థితికి చేరుకుంటున్నారు. కొన్ని రోజులకు ఆరోగ్యం క్షీణించి ఆసుపత్రుల పాలవుతున్నారు. కొందరు మతిస్థిమితం కోల్పోయి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఇంతలా కల్తీ కల్లు మాఫియా రెచ్చిపోతున్నా ఎక్సైజ్ శాఖ పట్టించుకోవడం లేదు. మాముళ్ల మత్తులో మునిగి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని హిందూపురం, మడకశిర, రాయదుర్గం, కళ్యాణదుర్గం, ఉరవకొండ ప్రాంతాల్లో డిమాండ్‌కు సరిపడా ఈత చెట్లు లేవు. దీన్ని అక్రమార్కులు ఆసరాగా చేసుకుని కల్తీ దందా సాగిస్తున్నారు. పది లీటర్ల స్వచ్ఛమైన కల్లుకు 150 లీటర్ల నీళ్లు కలుపుతారు. డైజోఫాం, క్లోరోహైడ్రేట్ తదితర రసాయనాలను వాడుతున్నారు. మొత్తం మిశ్రమాన్ని నీటి తొట్టెలో కలియ తిప్పుతారు. తీపి కోసం శాక్రిన్, నురగ రావడానికి అమ్మోనియం కలుపుతారు. ఇలా ఉదయం తయారు చేసిన మిశ్రమానికి ఈస్ట్ కలిపి సాయంత్రం వరకు పులియబెడతారు. ఆల్ఫ్రోజోలం అనే హానికరమైన రసాయనాన్ని వినియోగిస్తున్నారు. అల్ప్రాజోలం గ్రాము ధర రూ.500. ఒక గ్రాముతో డ్రమ్ము కల్లు తయారు చేయవచ్చు. అంటే సుమారు 300 సీసాలు తయారుచేసి ఒకదాన్ని రూ.40కు విక్రయిస్తూ జేబులు నింపుకొంటున్నారు. రసాయనాలను హైదరాబాద్ నుంచి గుత్తి, గుంతకల్లు మీదుగా తెప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఎక్సైజ్ నిబంధనల ప్రకారం కల్లు దుకాణం పరిధిలో ఎన్ని ఈత చెట్లు ఉన్నాయి? వాటి నుంచి రోజుకు ఎంత ఉత్పత్తి అవుతోంది? అనే వివరాలు పక్కాగా ఉండాలి. ఈత చెట్లకు నంబర్లు కేటాయించాలి. ఎక్సైజ్ అధికారులు రెండు దశాబ్దాల కిందటి లెక్కలనే చూపుతున్నారు. నిబంధనల ప్రకారం ఎక్సైజ్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు కల్లు దుకాణాలను పర్యవేక్షించాల్సి ఉన్నా.. క్షేత్రస్థాయిలో ఆ దిశగా చర్యలు కొరవడ్డాయి. నమూనాలను ప్రాథమికంగా పరీక్షించడానికి అధికారుల వద్ద మినీ కిట్లు ఉంటాయి. అధికారులు నమూనాల ఫలితాలను వెల్లడించడం లేదు. ఆల్ఫ్రోజోలం అనే హానికరమైన రసాయనాన్ని వినియోగిస్తున్నారు. అల్ప్రాజోలం గ్రాము ధర రూ.500. ఒక గ్రాముతో డ్రమ్ము కల్లు తయారు చేయవచ్చు. అంటే సుమారు 300 సీసాలు తయారుచేసి ఒకదాన్ని రూ.40కు విక్రయిస్తూ జేబులు నింపుకొంటున్నారు. కల్తీ తేలితే కొంత మొత్తం జరిమానా విధించి చేతులు దులుపుకొంటున్నారు. కల్తీ కల్లులో వాడే డైజోఫాం, క్లోరోహైడ్రేట్‌తో నాడీవ్యవస్థ తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఆలోచనా శక్తి తగ్గి.. మతిమరుపు రావడంతోపాటు కాలేయం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు. మానసిక, శారీరకంగా కుంగిపోయి.. కుటుంబం, సమాజం పట్ల విచక్షణా రహితంగా ప్రవర్తిస్తారు, దీర్ఘకాలిక వ్యసనంతో మరణం సంభవిస్తుందని పేర్కొంటున్నారు.

# రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు

## ఆర్టీఐ సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డా. చంటి ముదిరాజ్

హైదరాబాద్, జనవరి 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్రాంతి పండుగ, అందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని,సుఖసంతోషాలతో విలసిల్లాలని మనసారా కోరుకుంటూ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే, సంక్రాంతి పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలని,సంక్రాంతి సందడి, కనుమ మధురమైనజ్ఞాపకాలను తెచ్చిపెట్టాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ, ఆర్టీఐ కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అనధికారులు, అభిమానులకు పేరుపేరునా మరొక్కసారి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# యువతులకు బాసట.. ఉపాధిలో ఊరట..!


కాకినాడ :డ్వాక్రా మహిళల కుటుంబాల్లో విద్యావంతులైన యువతుల స్వయం ఉపాధికి అడుగులు పడుతున్నాయి. చదువుకుని ఖాళీగా ఉన్న అలాంటి వారిని గుర్తించి, వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. వీరి కోసం కొత్తగా ఇరుగుపొరుగునే వ్యాపారం (నైబర్‌హుడ్ బిజినెస్) విధానాన్ని తీసుకురాబోతోంది.. చదువుకుని నిరుద్యోగులుగా ఉన్న మహిళలు, యువతులతో ప్రత్యేకంగా డ్వాక్రా తరహాలో సంఘాలను ఏర్పాటు చేయాలనేది లక్ష్యం. తదుపరి దశలో డ్వాక్రా మహిళల కుటుంబాల్లోని పురుషులు, యువకులకూ విస్తరించాలని యోచిస్తున్నారు. ఇందులో భాగంగా కాకినాడ జిల్లాలో నైబర్‌హుడ్ బిజినెస్ విధానంపై డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో సెర్ప్ సిబ్బంది సర్వే పూర్తి చేశారు. 1,123 గ్రామ సంఘాల్లోని 39,524 డ్వాక్రా సంఘాలకు చెందిన 4,08,198 మంది సభ్యులపై ఈ సర్వే జరిగింది. 56,108 మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి కల్పించాలని కోరారు. ఆసక్తి ఉన్న మహిళలు, యువతులకు ఉపాధి కల్పించేందుకు సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ) శాఖతో అనుసంధానం చేయనున్నారు. ఇంటి నుంచి దూరం వెళ్లకుండా ఎక్కడికక్కడ వారి ఆసక్తికి అనుగుణంగా స్వయం ఉపాధి కల్పించాలన్నదే నైబర్‌హుడ్ బిజినెస్ లక్ష్యం.



వీరిని గ్రూపులుగా ఏర్పరచి, సహకార సంఘాల కింద రిజిస్టర్ చేస్తారు. చదువుకు అనుగుణంగా 12 రకాల విభాగాల్లో 49 జీవనోపాధులు కల్పిం చేలా కార్యాచరణ చేస్తున్నార్టు ప్రభుత్వాలు, ఆర్థిక సంస్థల నుంచి సహకారం అందిస్తారు. పదో తరగతి లోపు: 2,35,390 పదో తరగతి: 60,322 ఇంటర్ - 17,358 డిగ్రీ - 4,039 పీజీ - 896 సాంకేతిక విద్యావంతులు : 325 నిరక్షరాస్యులు : 89, 596 త్వరలో యూనిట్ల మంజూరు నైబర్‌హుడ్ బిజినెస్ సర్వేలో స్వయం ఉపాధికి ఆసక్తి చూపిన వారికి త్వరలో యూనిట్లు మంజూరు చేస్తారు. ఈలోగా గుర్తించిన వారి ఆసక్తికి అనుగుణంగా యూనిట్లను ప్రతిపాదిస్తాం.




# పంచాయతీలకు జవసత్వాలు



ఏలూరు :ఎన్డీయే ప్రభుత్వం పంచాయతీల అభివృద్ధి చేయూత అందిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 15వ ఆర్థిక సంఘం నిధులను కోతలు లేకుండా విడుదల చేసింది. ఉమ్మడి జిల్లాలో 937 గ్రామ పంచాయతీలు ఉండగా 2023-24 సంవత్సరానికి 15వ ఆర్థిక సంఘం రెండో విడత టైడ్ గ్రాంటు కింద రూ.22.64 కోట్లు విడుదల చేసింది. జనాభా, ప్రాంతం వారీగా గ్రామ పంచాయతీలకు 70 శాతం, మండల పరిషత్తుల కు 15, జిల్లా పరిషత్తుకు 15శాతం చొప్పున అందజేస్తారు. ఇలా వినియోగించుకోవచ్చు.. బేసిక్ గ్రాంటు ఏటా రెండు దఫాలుగా విడుదలవుతుంది.






# 'టిడ్కో' లబ్ధిదారుల ఆశలన్నీ కూటమిపైనే..?

చిత్తూరు: టీడీపీ 2014-19 మధ్యలో అధికారంలో ఉన్నప్పుడు పట్టణ మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి సంస్థ (టిడ్కో) ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు గృహ నిర్మాణాలను చేపట్టింది. 300, 365, 430 చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు రకాల గృహ నిర్మాణాలను ప్రారంభించారు. 300 చదరపు అడుగుల గృహానికి లబ్ధిదారుడి వాటా రూ.500 కాగా, 365 చ.అడుగులకు రూ.50 వేలు, అలాగే 430 చ.అడుగులకు రూ.లక్ష డిపాజిట్ చేయాలి. ఈ మొత్తాన్ని లబ్ధిదారుల నుంచి అధికారులు నిర్మాణానికి ముందే వసూలు చేశారు. ప్రతి యూనిట్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాయితీ రూ.1.50 లక్షల చొప్పున, మొత్తం రూ.3 లక్షలు ఉంటుంది. యూనిట్‌ను బట్టి బ్యాంకు రుణాలూ ఉంటాయి. టీడీపీ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్ని నగర, పురపాలక సంఘాల్లో 17,395 టిడ్కో గృహాలను మంజూరు చేసింది. అప్పట్లోనే లబ్ధిదారుల నుంచి డబ్బులు కూడా వసూలు చేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక పునాది దశలో ఉన్న గృహాలను 2020 జూన్‌లోనే రద్దు చేసేసింది. ఇలా ఉమ్మడి జిల్లాలో 6288 గృహాలు రద్దయ్యాయి. తిరుపతిలో 1200, చిత్తూరులో 672, మదనపల్లెలో 1056, శ్రీకాళహస్తిలో 1632, పుంగనూరులో 624, పుత్తూరులో 576, నగరిలో 528 గృహాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. వైసీపీ ప్రభుత్వం 6,288 మంది గృహాలను రద్దు చేసినా, వారు చెల్లించిన డిపాజిట్లను మాత్రం వెనక్కి ఇవ్వలేదు. రద్దయిన గృహాల్లో 1360 మంది రూ.500 వంతున చెల్లించిన రూ.6.80 లక్షలు, 2784 మంది రూ.50 వేల చొప్పున చెల్లించిన రూ.13.92 కోట్లు, 2384 మంది రూ.లక్ష చొప్పున చెల్లించిన రూ.23.84 కోట్ల డిపాజిట్లను వెనక్కి ఇవ్వలేదు. మొత్తంగా రూ.37.82 కోట్లు వెనక్కి ఇవ్వాల్సి ఉంది. మాకు ఇళ్లు దక్కలేదు.. డిపాజిట్లూ వెనక్కి



ఇవ్వలేదంటూ లబ్ధిదారులు నాలుగేళ్లుగా ఆవేదన చెందుతున్నారు. చిత్తూరు నగరంలోని పూణేపల్లె వద్ద టిడ్కో గృహ సముదాయాల్ని నిర్మించారు. టీడీపీ ప్రభుత్వంలో 70 శాతం పనులు పూర్తయ్యాయి. పునాది దశలో ఉన్న 672 గృహాలను ప్రభుత్వం రద్దు చేసింది. మిగిలిన 2832 గృహాల నిర్మాణానికి రూ.140 కోట్లను ఖర్చు చేశారు. గృహ సముదాయంలో రోడ్లు, కాలువలు వంటి మౌలిక వసతులూ కల్పించారు. 2020 మంది లబ్ధిదారులకు
మంజూరు పత్రాలను అందించారు. అయినా ఇక్కడ లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేయలేదు. నెల రోజుల్లో టిడ్కో ఇళ్లను పంపిణీ చేయాలంటూ ఇటీవల జరిగిన చిత్తూరు నగరపాలక సంస్థ సమావేశంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అధికారులను ఆదేశించారు. రద్దయిన ఇళ్ల లబ్ధిదారులకూ ప్రజాప్రతినిధులు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. పుంగనూరు మున్సిపాలిటీ పరిధిలోని గూడూరుపల్లె వద్ద నిర్మించిన టిడ్కో గృహ సముదాయాలను గతేడాది అక్టోబరులో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించారు.

# క్రీడారంగం పురోగమించేనా?

తిరుపతి : జిల్లా కేంద్రమైన తిరుపతిలో దాదాపు 20 ఎకరాల్లో శ్రీనివాస క్రీడా సముదాయం ఉంది. ఇందులో కార్యాలయం, ఇండోర్ స్టేడియం (షటిల్‌బ్యాడ్మింటన్, జిమ్, యోగా, బాక్సింగ్ క్రీడలకు అనుకూలంగా ఉంది). వెలుపల ఫ్లడ్‌లైట్లతో కూడిన రెండు టెన్నిస కోర్టులు, స్కేటింగ్ రింగ్, స్విమ్మింగ్ పూల్, క్రికెట్‌నెట్ ప్రాక్టీసు స్థలాలున్నాయి. తాత్కాలిక వసతుల మినహా శాశ్వత, అధునాతన సదుపాయాలు లేవు. అలాగే శ్రీకాళహస్తి, సత్యవేడులలో అరకొర ఏర్పాట్లతో క్రీడా ప్రాంగణాలు మాత్రమే ఉన్నాయి. హాకీ, ఫుట్‌బాల్, రెజ్లింగ్, వాలీబాల్, జోడో, స్విమ్మింగ్, స్కేటింగ్‌లకు మాత్రమే కోచ్‌లున్నారు. షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, జిమ్నాస్టిక్, ఖోఖో, అథ్లెటిక్, క్రికెట్ అంశాలకు శిక్షకులు కరువయ్యారు. దీంతోపాటుగా గ్రౌండ్స్‌మెన్స్, ఆఫీసు అటెండర్లు, స్విమ్మింగ్‌పూల్ లైఫ్‌గార్డ్స్, స్వీపర్లు, వాచ్‌మెన్ లేకుండా క్రీడాప్రాంగణాలు కొనసాగుతుండడం గమనార్హం. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రగిరిలో రూ.2.1కోట్లతో ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం ఏర్పాటైంది. అయితే ప్రభుత్వం మారగానే అర్ధంతరంగా పనులు ఆగిపోయాయి. ఇప్పటికీ మొండిగోడలతో దర్శనమిస్తోంది. ప్రాంగణం కూడా నిరుపయోగంగా ఉంటోంది. 2022లో తమిళనాడు తరహా జిల్లావ్యాప్తంగా అకాడమీలు, క్రీడా వసతి గృహాల ఏర్పాటు అన్నది ప్రతిపాదనలకే పరిమితమైంది. రూ.52లక్షలతో శ్రీనివాస క్రీడా సముదాయంలో వాణిజ్యసముదాయం నిర్మాణానికి అనుమతులు వచ్చినా నిధులు విడుదల కాలేదు. ఔట్‌డోర్ మైదానాల ఏర్పాటుకు చేసిన ప్రతిపాదన కూడా మరుగున పడిపోయింది. దీంతో డిస్ట్రిక్ట్ అథారిటీ కోచ్‌లు బయట పాఠశాలలు, కళాశాలలో శిక్షణ ఇస్తున్నారు. పే అండ్ ప్లే విధానంతో వసూలైన నగదు కూడా నేరుగా శాప్‌కు చేరడంతో జిల్లా క్రీడాభివృద్ధి కుంటుపడింది. మూడేళ్ల క్రితం అప్పటి పాలకులు స్వార్థంతో ప్రవేశపెట్టిన ఈ విధానం నిష్ప్రయోజనంగానే మిగిలిపోయింది. జిల్లా నుంచి ఏడాదికి దాదాపు రూ.50లక్షల వరకు శాప్‌ఖాతాలో జమ అవుతున్నా.. అక్కడినుంచి వచ్చే నిధులు మాత్రం రూ.18లక్షలే. దీనివల్లే క్రీడారంగం అభివృద్ధి చెందలేకపోతోందని



పలువురి క్రీడాభిమానుల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయం. జిల్లా క్రీడాప్రాధికార సంస్థలో పనిచేస్తున్న కోచ్‌లకు నాలుగు నెలలుగా జీతాలు రాలేదు.
దాంతో వారి కుటుంబ పోషణ భారంగా మారిపోయింది. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖేలో ఇండియా స్కీమ్ ద్వారా ఒకరు, శాప్ కోచ్‌లుగా ముగ్గురు (క్రికెట్, టెన్నిస్, హాకీ), ఔట్ సోర్సింగ్‌లో (జూడో, ఫుట్‌బాల్, రెజ్లింగ్, స్విమ్మింగ్, హాకీ), పే అండ్ ప్లేలో (వాలీబాల్, స్కేటింగ్, రెజ్లింగ్)మొత్తం డజను మంది కోచ్‌లు శిక్షణ అందిస్తున్నారు. కాగాఖేలో ఇండియా స్కీమ్, శాప్,పే అండ్ ప్లే కోచ్‌లకు మాత్రం నెల నెలా జీతాలు సక్రమంగా అందుతున్నాయి. ఔట్‌సోర్సింగ్ కోచ్‌లకు (ఒక్కొ క్కరికి రూ.19,500 చొప్పున) మార్చి, ఏప్రిల్, మే, జూన్ మాసాలకు సంబంధించిన జీతాలు చెల్లించలేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఆప్కాస్ పరిధిలో ఉండడంతో ఈ సమస్య ఉత్పన్నమైందని తెలుస్తోంది. ఆప్కాసకు మార్చికే కాలపరిమితి ముగిసిం ది. కొనసాగింపునకు సిఫార్సు చేసినా ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో సాధ్యపడలేదు. నూతన ప్రభుత్వం ఏర్పడి గత నెల చివర్లో ఆప్కాస్ సంస్థకు మరో ఏడాది కాలపరిమితి పొడిగింపు లభించింది. అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నామని, ఇకనైనా తమకు జీతాలు చెల్లించాలని ఆయా కోచ్‌లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఇప్పటికైనా మార్పు వచ్చేనా!

గోదావరిఖని:విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవడంతో నగరపాలిక నిర్వహణ మెరుగు పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేస్తానని, నిర్వహణ తీరు మెరుగు పరచుకోకుంటే చర్యలు తప్పవని శనివారం నిర్వహించిన నగరపాలిక సమీక్షలో కలెక్టర్ పేర్కొన్నారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడంటూ పారిశుద్ధ్య తనిఖీ అధికారిని ప్రభుత్వానికి సరెండర్ చేశారు. సుదీర్ఘకాలంగా విధులకు గైర్హాజరవుతున్న బిల్ కలెక్టర్‌ను సస్పెండ్ చేశారు. నగరపాలక ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించేందుకు ముగ్గురు అధికారులతో పాటు వారికి సహాయకులుగా 12 మంది పారిశుద్ధ్య పర్యవేక్షకులున్నారు. క్షేత్రస్థాయిలో సహాయ పర్యవేక్షకులు మాత్రమే పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపడుతుండగా పర్యవేక్షకులు మాత్రం అప్పుడప్పుడు క్షేత్రస్థాయి పర్యవేక్షణకు వెళుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు గుప్పించుకోవడం మినహా పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇంటింటా చెత్త సేకరణ మొదలుకొని సేంద్రియ ఎరువు తయారీలో ఒకప్పుడు రామగుండం నగరపాలిక ముందంజలో ఉండగా ఇప్పుడు పూర్తిగా గాడి తప్పింది. రహదారుల వెంట చెత్తకుప్పలు దర్శనమిస్తూనే ఉన్నాయి. నగరపాలక కార్యాలయంలో తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని జిల్లా పాలనాధికారి ఆదేశించడంతో సమయపాలన కొంత మెరుగు పడే అవకాశమున్నట్లు పలువురు భావిస్తున్నారు. పారిశుద్ధ్య విభాగంలోని కొందరు కార్మికులు ఒకరికి బదులుగా ఒకరు విధులకు వస్తుండగా కొందరు విధులకు రాకుండానే వేతనాలు పొందుతున్నారనే ఆరోపణలున్నాయి. కొందరు తాజా, మాజీ ప్రజాప్రతినిధుల ఇళ్లల్లో పనిచేస్తున్నట్లు సమాచారం.



నగరపాలక కమిషనర్‌గా శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టిన వెంటనే వీటిపై దృష్టి సారించి ఇళ్లల్లో పనిచేసేవారిని వెనక్కి పిలిపించడంతో పాటు హాజరులో అక్రమాలను అరికట్టేలా నిరంతరంగా క్షేత్రస్థాయి పర్యటన చేపట్టడంతో కొంత మేరకు ప్రయోజనం చేకూరుతోంది. తమకు బిల్లుల చెల్లింపుల్లో సంబంధిత విభాగానికి చెందిన ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ గుత్తేదారులు స్వయంగా జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేయడం గమనార్హం. కార్పొరేషన్‌లో డంపింగ్ యార్డు సమస్య తీవ్రంగా ఉంది. నగరంలో సేకరించిన చెత్తను ఎక్కడ పడేయాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో గోదావరి ఒడ్డున వ్యర్థాలను పడేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు ప్రణాళికాబద్ధంగా నిర్వహణను మెరుగు పరుస్తాం. నగరంలోని పారిశుద్ధ్య కార్మికులంతా పనులు నిర్వహించాల్సి ందే. బయోమెట్రిక్ యంత్రాలను తెప్పించేందుకు టెండరు పిలిచాం. త్వరలోనే పూర్తిస్థాయిలో బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తాం.


# రూ.32 లక్షలకుపైగా ఎరువులు, విత్తనాలు సీజ్



గుంటూరు : వ్యవసాయ శాఖ ప్రత్యేక తనిఖీ బృందాలు విజిలెన్స్ అధికారులతో కలిసి గుంటూరు, పల్నాడు జిల్లాల్లో విత్తనాలు, పురుగు మందులు, ఎరువుల ఉత్పత్తిదారులు, అమ్మకందారుల దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. గుంటూరు జిల్లాలో 6 విత్తన ఉత్పత్తి, అమ్మకందారుల దుకాణాలు తనిఖీ చేసి, నిబంధనలు పాటించని వారి విక్రయ కేంద్రాల్లో రూ.23.31 లక్షల విలువైన 10.33 క్వింటాళ్ల మిర్చి, పత్తి విత్తనాల విక్రయాలు నిలిపేశారు. నాణ్యతా ప్రమాణాల కోసం 8 మిర్చి విత్తన శాంపిళ్లను సేకరించి, పరీక్షల నిమిత్తం లేబోరేటరీకి పంపించా రు.విత్తన, ఉత్పత్తిదారుల, అమ్మకందారులు మిర్చి విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, విత్తనాల నిల్వలను స్టాక్ బోర్డులో ప్రకటించాలని, రైతులకు బిల్లులివ్వాలని అధికారులు స్పష్టం చేశారు. తనిఖీల్లో ఎడిఎ ఓఎస్ఎస్ సునీల్‌కుమార్, కోనసీమ ఎడిఎ కె.నాగేశ్వరరావు, ఎడిఎ బాలాజీనాయక్, సిఐ విజిలెన్స్ ఎం.మాణిక్యరావు, జెడిఎ ఆఫీసు నుండి ఎఓ టెక్నికల్ గౌతమ్, ప్రసన్న పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో పలు విత్తన దుకాణాల్లో అధికారులు తనిఖీలు చేపట్టారు. వ్యవసాయ శాఖ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు రెండు బృందాలుగా ఏర్పడి చేపట్టిన తనిఖీల్లో మొదటి బృందం సరైన పత్రాలు లేని రూ.4.77 లక్షల విలువైన విత్తన విక్రయాలను నిలిపేశారు. రెండో బృందం ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీలు, డీలర్ షాపులను తనిఖీ చేసి ట్రాన్స్‌పోర్టు ఏజెన్సీలో సరైన పత్రాలు లేని రూ.1.27 లక్షల బయో ఉత్పత్తులు, పురుగు మందులను సీజ్ చేశారు. విత్తన డీలర్ల దగ్గర సరైన ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేని రూ.4.08 లక్షల మొక్కజొన్న విత్తనాలను సీజ్ చేశారు. తనిఖీల్లో కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ టీమ్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, విజిలెన్స్ ఎస్‌ఐ రవికుమార్, విజిలెన్స్ ఎస్‌ఐ రామచంద్రయ్య, నరసరావుపేట ఎడిఎ మస్తానమ్మ, నరసరావుపేట మండల వ్యవసాయ శాఖ అధికారి నరేంద్ర బాబు, లైజనింగ్ ఆఫీసర్స్ ఏవో ప్రవీణ్, వరలక్ష్మి, ఏఈఓ బ్రహ్మయ్య, రామిరెడ్డి, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

# టన్నుల కొద్దీ తీసేస్తున్నా కొలిక్కిరాని పూడికతీత

తెనాలి: పట్టణంలోని మురుగు కాల్వల్లో పూడిక తీత పనులు కొనసాగుతున్నాయి. దీర్ఘకాలికంగా పూడికతీతకు నోచని కాల్వల్లో వ్యర్థాల తొలగింపు అధికారులకు సవాలుగానే మారింది. రోజులకు రోజులు కష్టపడుతున్నా కొలిక్కి రావడం లేదు. ప్రధానంగా ముగురు కాల్వల్లో ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తుండాలి. దానికోసం ప్రత్యేకంగా 40 మంది కార్మికులను పురపాలక సంఘం అదనంగా ఉపయోగిస్తున్నా పూర్తిస్థాయిలో పనులు చేయకపోవటంతోనే ఇప్పుడు సమస్య జఠిలమైందని స్థానికులు అంటున్నారు. పైగా ఎక్కడికక్కడ కాల్వలపై శ్లాబ్ తరహాలో బల్లలు, బండలు వేసి సిమెంట్ చేసేశారు. దీంతో వ్యర్థాలు తొలగించేందుకు వీల్లేకుండా పోయింది.
ఫలితంగా వర్షం పడితే వీధులన్నీ జలమయం కావటం, వర్షపునీటికి మురుగునీరు తోడై ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ నేపథ్యంలో మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రంగా స్పందించారు. కమిషనర్‌తో పాటు అధికారులతో సమీక్షించి మురుగు కాల్వల



ప్రక్షాళనకు ఆదేశించారు. దీనిపై దాదాపు 15 రోజులుగా టౌన్‌ప్లానింగ్ విభాగం కసరత్తు చేస్తోంది. ఎక్కడి కక్కడ సైడు కాల్వలపై శ్లాబుల తరహాలో ఏర్పాటు చేసుకున్న బండలను జెసిబితో తొలగించి టన్నుల కొద్దీ వ్యర్థాలను కాల్వల నుంచి వెలికి తీస్తున్నారు. బుర్రిపాలెం రోడ్డులో చేపట్టిన పనులు శరవేగంగా సాగుతున్నాయి.

# బయోగ్యాస్.. నిర్వహణ తుస్!




వేములవాడ: వేములవాడలోని రాజన్న గోశాలలో కోడెల, ఆవుల పేడ వృథా పోకుండా విద్యుత్తు తయారు చేసి గోశాలతోపాటు పక్కనే ఉన్న ఏరియా ఆసుపత్రి అవసరాలకు అందించాలన్న లక్ష్యం నీరుగారుతోంది. కోడెలు, ఆవులు వందల సంఖ్యలో ఉండటంతో ప్రతి రోజు 25 టన్నుల పేడ సమకూరుతుంది. దీంతో దాదాపు 24 కిలోవాట్లకు పైగా విద్యుత్తు ఉత్పత్తిఅయ్యే అవకాశం ఉండడంతో బయోగ్యాస్ విద్యుత్తు ప్లాంట్ నిర్మాణాన్ని చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఏడాది క్రితమే ప్లాంట్‌ను ప్రారంభించారు కానీ..ఆలయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిరుపయోగంగా మారింది. బయోగ్యాస్ విద్యుత్తు ప్లాంట్‌లో పేడను మిక్సింగ్ చేసే పరికరం అతి ముఖ్యమైనది. ఇది మరమ్మతుకు గురైనా తగిన మరమ్మతు నిర్వహించకుండా వదిలేశారు. ఫలితంగా రోజుల తరబడి ప్లాంట్ పనిచేయకుండానే ఉంటోంది.దీని మరమ్మతును తమిళనాడులో చేయించాల్సి ఉండగా.. అధికారులు వేగంగా ఆ దిశగా తగిన చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రూ.లక్షలు వెచ్చించిన యంత్రంలో సాంకేతికలోపం తలెత్తితే సరిచేయకుండా వదిలేయడం సరికాదని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్లాంట్‌ను వినియోగంలోకి తీసుకొచ్చి పకడ్బందీ నిర్వహణ చేపట్టాలని కోరుతున్నారు. వేములవాడ మున్సిపల్ అధికారులు రూ.31.60 లక్షలతో తిప్పాపూర్‌లోని శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం గోశాలలో బయోగ్యాస్ విద్యుత్తు ప్లాంట్‌ను ఏర్పాటు చేసి నిర్వహణను దేవస్థానానికి అప్పగించారు. ఈ ప్లాంట్‌కు రోజూ దాదాపు 24 కిలోవాట్లకు పైగా విద్యుత్తును ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంది. ప్లాంట్ ఆ తరువాత ప్లాంట్‌లో విద్యుత్తు ఉత్పత్తి పెరిగింది. దీంతో సమీపంలోని ప్రాంతీయ ఆసుపత్రికి సైతం వినియోగించేందుకు నిర్ణయించారు.

# ప్రభుత్వ ఫైళ్ల దహనం..!

పుంగనూరు : చిత్తూరు జిల్లా పుంగనూరు ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా శ్మశానం వద్ద శుక్రవారం తెల్లవారుజామున ప్రభుత్వ రికార్డులు దహనమయ్యాయి. గుర్తుతెలియని వ్యక్తులు ప్రభుత్వ కార్యాలయానికి చెందిన రికార్డులను సంచిలో వేసుకొని రహస్యంగా కాల్చి బూడి దచేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎంపీడీవో కార్యాలయంలో నిధుల దుర్వినియోగానికి సంబంధించిన రికార్డులు చేరిపేయాలనే ఈచర్యకు పాల్పడ్డారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వైసీపీ పాలనలో ఏదైనా అవినీతి, అక్రమాలు జరిగిఉంటే టీడీపీ ప్రభుత్వంలో వెలికి తీస్తారనే భయంతో ఉపాధిహామీ ఇతరశాఖల రికార్డులు కాల్చివేశారా అనే ప్రచారమూ జరుగుతోంది.



# నేలకు దిగనున్న ఇసుక ధరలు..!

తిరుపతి:గత ఐదేళ్ళుగా నింగికెక్కిన ఇసుక ధరలు రేపటి నుంచీ నేలకు దిగనున్నాయి. ఎన్నికల ప్రచారంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఇసుకను ఉచితంగా అందజేస్తామన్న హామీకి అనుగుణంగా కొత్త ప్రభుత్వం ఇసుకపై నూతన విధానాన్ని రూపొందించింది. ప్రాథమికంగా స్టాక్ పాయింట్ల నుంచీ ఇసుకను వినియోగదారులకు అందించేందుకు విధి విధానాలను ప్రకటించింది.స్టాక్ పాయింట్ నిర్వహణకు, లోడిం గ్‌కు అయ్యే ఖర్చు వంటి వాటికి మాత్రమే వినియోగదారులు ప్రభుత్వానికి డబ్బు చెల్లించాలని స్పష్టం చేసింది. ఇది నామమాత్రపు ధరేనని,రవాణా ఖర్చు మాత్రం వినియోగ దారులు భరించాల్సి వుంటుందని ప్రకటించింది. మొత్తం మీద గత ఐదేళ్ళుగా రూ. 5 వేల నుంచీ రూ. 6 వేల వరకూ పలికిన ఇసుక లోడు ధర ఇపుడు ప్రజలకు అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం జిల్లాకు సంబంధించిన ఇసుక లభ్యత, స్టాక్ పాయింట్ల వివరాలు, నిర్ణయించిన ధరల వివరాలను కలెక్టర్ వెంకటేశ్వర్ సీఎస్‌కు వివరించారు. జిల్లాలో సోమవారం నుంచీ ఐదు స్టాక్ పాయింట్లు జనానికి అందుబాటులోకి రానున్నాయి. శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని సుబ్బానాయుడు కండ్రిగ వద్ద రెండు , పిచ్చాటూరు మండలం ఏకే బీడు వద్ద ఒకటి, దొరవారిసత్రం మండలం మామిళ్ళ పాడులో ఒకటి, వెంకటగిరి మండలం మొదులుగుంటలో ఒకటి చొప్పున ఐదు స్టాక్ పాయింట్లను జిల్లా యంత్రాంగం గుర్తించింది. వీటిని సోమవారం నుంచీ తెరవనున్నారు. ఉదయం 6 నుంచీ సాయంత్రం 6 దాకా స్టాక్ పాయింట్లలో ఇసుక బట్వాడా జరుగుతుంది.సుబ్బానాయుడు కండ్రిగ, ఏకే బీడుల్లోని మూడు స్టాక్‌పాయింట్లలో టన్ను ఇసుకకు రూ. 200 చొప్పున ప్రభుత్వానికి చెల్లించాలి. మామిళ్ళపాడు వద్ద రూ. 465 చొప్పున, మొదులుగుంట స్టాక్ పాయింట్‌లో టన్నుకు రూ. 590 వంతున చెల్లించాలి.ఆధార్ కార్డు ప్రాతిపదికగా రోజుకు ఒక వ్యక్తికి గరిష్టంగా 20 టన్నుల ఇసుక మాత్రమే స్టాక్ పాయింట్‌లో కేటాయించనున్నారు. అంటే ట్రాక్టర్ లోడ్ ప్రాతిపదిక తీసుకుంటే రోజుకు ఐదు లోడ్‌ల ఇసుక మాత్రమే ఒకరు పొందడానికి వీలవుతుంది.ఇసుక ధరల చెల్లింపునకు ప్రభుత్వం డీఎంజీ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. వెబ్‌సైట్‌లోని క్యూఆర్‌కోడ్‌ను స్కాన్ చేసి డిజిటల్ పేమెంట్(ఫోన్‌పే, పేటీఎం, గూగుల్‌పే) ద్వారా చెల్లించి స్టాక్ పాయింట్ వద్ద రశీదు చూపిస్తే ముందు వచ్చిన వారికి ముందుగా అన్న ప్రాతిపదికన ఇసుక కేటాయింపులు జరుగుతాయి.ఇసుక ద్వారా వచ్చిన ఆదాయం కూడా స్థానిక సంస్థలకే జమ కానుంది. జిల్లాలో సుమారు 2లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉంది. నాయుడుపేట పరిధిలోని కూచివాడలో సుమారు 5లక్షల క్యూబిక్ మీటర్ల టన్నుల ఇసుక తవ్వకాలకు మైనింగ్ అధికారులు రీచ్‌లను గుర్తించారు.



పర్యావరణ అనుమతులు రాగానే ప్రజావసరాలకు కావాల్సిన ఇసుక అందుబాటులోకి రానుంది. గ్రామ పంచాయతీల పరిధిలోని వాగులు వంకల్లో ఇసుక తీత, లోడింగ్ వంటి వాటికి యంత్రాలు వాడకూడదని ప్రభుత్వం సూచించింది. గ్రామప్రజల అవసరాల నిమిత్తం ఇసుకను ఉచితంగా వినియోగించుకోవచ్చు. అయితే ఇసుక వ్యాపారులు ఎవరైనాసరే అక్రమంగా ఇసుక తరలించినా డంపింగ్ చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని అధికారులు హెచ్చరించారు. దీనిపై పోలీసులు,సెబ్, రెవెన్యూ శాఖలు ప్రత్యేక దృష్టి పెట్టనున్నాయి.

# ఆధార్ నంబర్ ఉందా.. అయితే డబ్బులు విత్‌డ్రా చాలా ఈజీ!



ప్రస్తుతం వినియోగదారులు నగదు కంటే డిజిటల్ లావాదేవీలను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అయితే మనకు నగదు అవసరమయ్యే సందర్భాలు చాలా ఉన్నాయి. సాధారణంగాతక్షణమే నగదు విత్‌డ్రా చేయడానికి ఉపయోగిస్తారు. కానీ డబ్బును విత్‌డ్రా చేసుకోవడానికి చాలా సులభమైన మార్గం కూడా ఉంది. మీరు మీ ఆధార్ కార్డు ద్వారా ఈ నగదు విత్‌డ్రా చేయవచ్చు. అంటే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వినియోగదారులకు(ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్)ని అందిస్తోంది. ఈ సేవ వినియోగదారులు ఆధార్ కార్డ్ నంబర్, బయోమెట్రిక్‌తో బ్యాంకింగ్ సంబంధిత పనిని చేయడానికి అనుమతిస్తుంది. మైక్రో-ఎటిఎమ్‌లో క్యాష్ విత్‌డ్రా, బ్యాలెన్స్ విచారణ, నిధుల బదిలీ కోసం దీనిని ఉపయోగించవచ్చు. ఆధార్ కార్డ్ నుండి నగదు విత్‌డ్రా చేయడానికి మీ ఆధార్ నంబర్‌ను బ్యాంక్ ఖాతాకు లింక్ చేయడం చాలా ముఖ్యం. మీ ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా లింక్ చేసుంటే ఈ స్టెప్స్ పాటించండి. అనుసరించండి:- 1 ఆధార్‌కి మద్దతిచ్చే బ్యాంకింగ్ ఏజెంట్ లేదా మైక్రో-ని సందర్శించండి. ఇవి సాధారణంగా గ్రామీణ ప్రాంతాలు, బ్యాంకింగ్ అవుట్‌లెట్‌లు లేదా మొబైల్ బ్యాంకింగ్ సేవలలో కనిపిస్తాయి. 2 మైక్రోమీ 12 అంకెల ఆధార్ నంబర్‌ను నమోదు చేయండి. 3 ఫింగర్ ప్రింట్ స్కానర్ సహాయంతో బయోమెట్రిక్ ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయండి. అథెంటిఫికేషన్ విజయవంతం కావాలంటే మీ డేటా తప్పనిసరిగా ఆధార్ కార్డ్‌తో సరిపోలాలి. 4 అథెంటిఫికేషన్తర్వాత, సిస్టమ్ మీకు అనేక ఎంపికలను చూపుతుంది. దీని నుండి 'నగదు విత్‌డ్రా' ఎంచుకోండి. 5 మీరు విత్‌డ్రా చేయాలనుకుంటున్న నగదు మొత్తాన్ని నమోదు చేయండి. ఇలా చేసిన తర్వాత, మీ లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతా నుండి డబ్బు డెబిట్ అవుతుంది. మీరు డిపాజిట్ చేస్తున్న మొత్తం విత్‌డ్రా పరిమితిలోపు ఉండాలని గుర్తుంచుకోండి. 6 లావాదేవీ పూర్తయిన తర్వాత బ్యాంకింగ్ ఏజెంట్ మీకు నగదు ఇస్తారు. అంతేకాకుండా మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు లావాదేవీ పూర్తయిన మెసేజ్ కూడా అందుతుంది.

1 అధీకృత బ్యాంకింగ్ సేవలకు మాత్రమే మీ ఆధార్ నంబర్‌ను అందించండి. 2 లావాదేవీ హెచ్చరికల కోసం మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్‌గా ఉంచండి. 3 ప్రక్రియలో ఉపయోగించిన వేలిముద్ర స్కానర్ సురక్షితంగా ఉందో లేదో చెక్ చేయండి.

# భారీగా పతనమైన బంగారం ధర.!



బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. నిన్నటితో పోల్చి చూస్తే బంగారం ధర 300 రూపాయలు తగ్గింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.77,833 పలికింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71,363 పలికింది. గత వారం రోజులుగా బంగారం ధరలు తీవ్రంగా హెచ్చుతగ్గులకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో పసిడి ప్రియులు బంగారం కొనుగోలు చేసేందుకు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉంటే గడచిన 3 నెలల్లో చూసినట్లయితే బంగారం ధర దాదాపు జూలై చివరి వారంలో బంగారం ధర 67 వేల రూపాయలు మాత్రమే ఉంది. బడ్జెట్ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం తగ్గించడంతో బంగారం ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. కానీ అక్కడ నుంచి వేగంగా బంగారం ధర పుంజుకొని నేడు ఏకంగా 78 వేల రూపాయల ఎగువన రికార్డు ధరను నమోదు చేశాయి. ప్రస్తుతం రికార్డు ధర సమీపంలో బంగారం ధర ట్రేడ్ అవుతోంది. బంగారం ధరలు భవిష్యత్తులో తగ్గుతాయా లేక పెరుగుతాయా అనే సందేహం చాలా మందిలో కలుగుతోంది. ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితులు చూస్తే బంగారం ధరలు ఇప్పట్లో తగ్గే అవకాశం కనిపించడం లేదు అమెరికా వంటి దేశాల్లో ఆర్థిక సంక్షోభం పొంచి ఉంది. ఇజ్రాయిల్ ఇరాన్ మధ్య యుద్ధం ఈ ఆందోళనలను మరింత ఉధృతం చేసింది. దీంతో బంగారం ధరలు భారీగా పెరిగే అవకాశం కనిపిస్తోంది. పసిడి ధరలు భారీగా పెరిగినట్లు అయితే బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారికి ఇబ్బందులు తలెత్తుతాయి. అయితే పసిడి ధరలు భవిష్యత్తులో కొంచెం కరెక్షన్?కు లోనయ్యే ఉందని స్వల్పంగా హెచ్చుతగ్గులకు గురవుతుందని సూచిస్తున్నారు. అయితే ఇది స్వల్పకాలికమే గాని దీర్ఘకాలికంగా కాదని చెప్తున్నారు. ఇక బంగారంలో పెట్టుబడి పెట్టి లాభాలను పొందాలి అనుకునేవారు కేంద్ర ప్రభుత్వం జారీ చేసే సావరిన్ గోల్డ్ బాండ్లలో ఇన్వెస్ట్ చేస్తే చాలా మంచిదని సూచిస్తున్నారు.

# కళ్లు చెదిరే లాభాలు.. పేపర్ బ్యాగ్ తయారీతో భారీగా ఆదాయాలు



రోజులు మారుతున్నాయి, మారిన కాలానికి అనుగుణంగా వ్యాపార ఆలోచనల్లోనూ మార్పులు వస్తున్నాయి. మార్కెట్ అవసరాలతో పాటు, మార్కెట్లో ట్రెండీ బిజినెస్‌ను స్టార్ట్ చేయడం వల్ల భారీగా లాభాలు ఆర్జించవచ్చు. ప్రస్తుతం ప్రభుత్వాలు ప్లాస్టిక్స్ వినియోగాన్ని భారీగా తగ్గిస్తున్నాయి. ఇందులో భాగంగానే ప్లాస్టిక్ కవర్స్‌పై నిషేధం విధించారు. ఈ క్రమంలోనే పేపర్ బ్యాగ్‌లకు డిమాండ్ పెరుగుతోంది. చిన్న చిన్న దుకాణాలు మొదలు, పెద్ద పెద్ద షాపుల వరకు పేపర్ బ్యాగులను ఉపయోగిస్తున్నారు. ఈ పేపర్ బ్యాగుల తయారీ వ్యాపారాన్ని ప్రారంభిస్తే మంచి లాభాలు ఆర్జించవచ్చు. ఇంతకీ పేపర్ బ్యాగ్‌ల తయారీకి ఎంత ఖర్చు అవుతుంది.? లాభాలు ఎలా ఉంటాయన్న వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. సాధారణంగా పేపర్ బ్యాగ్ తయారీ పరిశ్రమను ప్రారంభించాలంటే ముఖ్యంగా మూడు మిషన్స్ కావాలి. వీటిలో ఒకటి.. పేపర్ బ్యాగ్ మేకింగ్ మిషన్. ఇందులో విత్ ప్రింట్ కూడా ఉంటుంది. కస్టమర్స్ అవసరాలకు అనుగుణంగా ప్రింట్ చేయొచ్చు. ఈ మిషిన్స్ ప్రారంభ ధర రూ. 3 లక్షల నుంచి మొదలవుతుంది. క్రేజింగ్ మిషన్, హైలెట్ పంచ్ మిషన్ అవసరపడుతుంది. ఇక పేపర్ బ్యాగ్‌ల తయారీకి కొంతమేర స్థలం కావాల్సి ఉంటుంది. 3 ఫేజ్ విద్యుత్ లైన్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. బ్యాగులను తయారు చేసిన తర్వాత మీరే సొంతంగా బ్రాండింగ్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో కూడా విక్రయించవచ్చు. ఇక లాభాల విషయానికొస్తే.. ఒక కేజీ పేపర్ బ్యాగుల తయారీకి రూ. 30 నుంచి రూ. 35 వరకు ఖర్చవుతుంది. వీటిని రూ. 60 వరకు అమ్ముకోవచ్చు. అంటే కిలో పేపర్ బ్యాగులను విక్రయిస్తే కనీసం రూ. 30 లాభం ఆర్జించవచ్చు. ఈ మిషిన్స్ సహాయంతో రోజుకు 700 కిలోల పేపర్ బ్యాగులను తయారు చేయవచ్చు. అంటే రోజుకు రూ. 18,000 వరకు ఆదాయం పొందొచ్చు.

# తారెత్తిస్తున్న ధరలు.. సామాన్యుడి జీవనం అస్తవ్యస్థం!



న్యూఢిల్లీ : విజృంభిస్తున్న ద్రవ్యోల్బణంతో సామాన్యుడి జీవనం అస్తవ్యస్థమైపోతున్నది. గత నెల అటు రిటైల్, ఇటు టోకు ద్రవ్యోల్బణం రెండూ పెరిగాయి మరి. సెప్టెంబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత చిల్లర ద్రవ్యోల్బణం 9 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 5.49 శాతంగా నమోదైంది. గత ఏడాది డిసెంబర్ (5.69 శాతం) తర్వాత ఇదే అత్యధికం కావడం గమనార్హం. ఇక అంతకుముందు నెల ఆగస్టులో ఇది 3.65 శాతంగానే ఉన్నది. కానీ నెల రోజుల్లో దాదాపు 2 శాతం ఎగిసింది. నిరుడు సెప్టెంబర్‌లో 5.02 శాతంగా ఉన్నది. ఈ మేరకు సోమవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. హోల్‌సేల్ ద్రవ్యోల్బణం (డబ్ల్యూపీఐ) కూడా పైపైకే వెళ్తున్నది. గత నెల 1.84 శాతంగా నమోదైంది. ఆహారోత్పత్తులు ప్రధానంగా కూరగాయల ప్రభావం దీనిపైనా కనిపించింది. ఆగస్టులో ఇది 1.31 శాతంగానే ఉన్నా.. నిరుడు సెప్టెంబర్‌లోనైతే మైనస్ 0.07 శాతంగా ఉండటం గమనార్హం. కాగా, దేశంలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు కూడా ద్రవ్యోల్బణం పెరుగుదలకు కారణమవుతున్నాయని ఎన్ఎస్‌వో చెప్తున్నది. అలాగే నిరుడు సెప్టెంబర్‌లో తక్కువగా ఉండటం వల్ల కూడా ఈసారి ఎక్కువైందనుకోవాల్సి వస్తున్నదని అంటున్నది. వచ్చే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్లను తగ్గిస్తుందనుకుంటే ఈ ద్రవ్యోల్బణం గణాంకాలు ఆ అంచనాలకు గండి కొట్టాయనిపిస్తున్నది. సుదీర్ఘకాలం తర్వాత ఇటీవలి ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ తమ పాలసీ వైఖరిని మార్చుకున్న విషయం తెలిసిందే. ఇన్నాళ్లూ హాకిష్ పాలసీ (అధిక వడ్డీరేట్ల విధానం)ని అవలంభించిన సెంట్రల్ బ్యాంక్.. ఇకపై తటస్థ వైఖరి (న్యూట్రల్ పాలసీ)కి మారింది. దీంతో రెపోరేటు తగ్గుతుందన్న సంకేతాలు వచ్చాయి. అయితే ఇప్పుడు రిటైల్‌తోపాటు హోల్‌సేల్ ద్రవ్యోల్బణాలు ఎగిసిపడటం ఈ ఆశలపై నీళ్లు చల్లినైట్టెంది. నిరుడు ఏప్రిల్ నుంచి రెపోరేటును 6.5 శాతం వద్దే ఆర్బీఐ కొనసాగిస్తున్నది. దీంతో వ్యక్తిగత, గృహ, వాహన తదితర రుణాలపై వడ్డీరేట్లు ఎక్కువగానే ఉంటున్నాయి. ఇది ఆయా రంగాల అమ్మకాలనూ ప్రభావితం చేస్తుండగా, దేశ ఆర్థిక వృద్ధినీ దెబ్బతీస్తున్నది. దీంతో వడ్డీరేట్లను తగ్గించాలన్న డిమాండ్లు వ్యాపార, పారిశ్రామిక వర్గాల నుంచి ఎక్కువైపోయాయి. మరి డిసెంబర్ ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ నిర్ణయం ఎలా? ఉంటుందో చూడాలి. రిటైల్ ద్రవ్యోల్బణం ఇంతలా పెరిగిపోవడానికి కారణం ఎంతకీ దిగిరాని ఆహారోత్పత్తుల ధరలే. ముఖ్యంగా కూరగాయల రేట్లు తారా స్థాయిలోనే కదలాడుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) వివరాల ప్రకారం ఆహార ద్రవ్యోల్బణం ఈ సెప్టెంబర్‌లో 9.24 శాతానికి ఎగిసింది.

# ఇరాన్ పై కన్నెర్ర చేసిన అమెరికా.. 16 చమురు కంపెనీలపై ఆంక్షల కొరడా



ఇరాన్ పై అమెరికా ఆంక్షలు కొరడా ఝులిపించింది. ముఖ్యంగా ఇరాన్ తాజాగా ఇజ్రాయిల్ పై మిస్సైళ్లతో ప్రత్యక్ష యుద్ధానికి దిగడంతో అమెరికా ఈ నిర్ణయం తీసు కుంది. వాణిజ్య, వ్యాపార ఒప్పందాలను బ్లాక్ లిస్టులో పెడుతూ అమెరికా తీసుకున్న ఈ నిర్ణయంతో ఇరాన్ ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ అంశంలో భాగంగా ఇరాన్ కు చెందిన 16 చమురు కంపెనీలను, 17 చమురు నౌకలను అమెరికా బ్లాక్ లిస్టులో పెట్టింది. ఈ నేపథ్యంలో ఇరాన్ పై విధించిన ఆంక్షలు అటు ప్రపంచ వాణిజ్యంపై కూడా ప్రభావం చూపించనున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు కలిగిన దేశాల్లో ఇరాన్ మూడవ స్థానంలో ఉంది. అంతేకాదు చమురు సరఫరా లో కూడా ఇరాన్ ది కీలక స్థానం. పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పెట్రోల్ ఎగుమతుల్లో కూడా ఇరాన్ ముందు స్థానంలోనే ఉంది. ఈ నేపథ్యంలో అమెరికా విధించిన ఈ ఆంక్షలుతో, నాటో దేశాలు ఇరాన్ తో అన్ని రకాల వాణిజ్య సంబంధాలను నిలిపివేసే ప్రమాదం ఉంది. అటు అమెరికా ఆంక్షల కారణంగా భారత్, చైనా వంటి అతి పెద్ద దిగుమతి దారులుగా ఉన్నాయి. దీంతో ఈ దేశాలు ఇరాన్ తో వాణిజ్య సంబంధాలపై పునరాలోచనలో పడే అవకాశం ఉంటుంది. భారత్ చమురు దిగుమతుల్లో ఇరాన్ దే అగ్రస్థానంగా ఉంది. ఈ నేపథ్యంలో భారత్ సైతం ఇరాన్ నుంచి చమురు దిగుమతులను చేసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. అయితే భారత్ అమెరికా నాటో కూటమిలో భాగస్వామి కాదు. కనుక స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. గతంలో రష్యాపై కూడా అమెరికా ఆంక్షలు విధించినప్పుడు, రష్యా నుంచి భారత్ అతి తక్కువ ధరకే క్రూడ్ ఆయిల్ దిగుమతి చేసుకుంది. అటు చైనా కూడా గతంలో అమెరికా ఆంక్షలు విధించిన దేశాలతో వాణిజ్య సంబంధాలను కొనసాగించింది. చైనా రష్యా మధ్య ఇప్పటికీ వాణిజ్య బంధం బలంగానే ఉంది. ఇరాన్ తో కూడా చైనాకు మంచి వాణిజ్య సంబంధాలు ఉన్నాయి.

ఇరాన్ లోని చాబాహార్ పోర్టు, చైనాకు అత్యంత కీలకమైనది. అలాగే భారత్ కూడా చాబహార్ పోర్టు ద్వారా చమురు దిగుమతులను పెద్ద ఎత్తున చేసుకుంటుంది. మరి అమెరికా విధించిన ఆంక్షలు ఇరాన్ పై ఎలాంటి ప్రభావం చూపుతాయో వేచి చూడాల్సిన అవకాశం ఉంది. అయితేగల్ఫ్ సంక్షోభం మరికొంత కాలం సాగినట్లయితే ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం చూపించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని మధ్య మార్గం సూచించాలని ఈ సందర్భంగా పలు దేశాలు డిమాండ్ చేస్తున్నాయి.


# ఇజ్రాయిల్‌కు థాడ్ యాంటీ మిస్సైల్ సిస్టమ్‌ను అప్పగిస్తున్న అమెరికా



న్యూయార్క్: ఇజ్రాయిల్‌కు అత్యంత శక్తివంతమైన థాడ్ మిస్సైల్‌ను అమెరికా ఇవ్వనున్నది. ఈ విషయాన్ని అమెరికా రక్షణ కార్యాలయం పెంటగాన్ ధ్రువీకరించింది. టర్మినల్ హై ఆల్టిట్యూడ్ ఏరియా డిఫెన్స్(థాడ్) బ్యాటరీ ద్వారా ఇజ్రాయిల్ ఆయుధ శక్తి పెరగనున్నది. తాజాగా ఇరాన్ తన మిస్సైళ్లతో ఇజ్రాయిల్‌పై దాడి చేస్తున్న నేపథ్యంలో అమెరికా తన థాడ్ క్షిపణి వ్యవస్థను ఇచ్చేందుకు రెడీ అయ్యింది. అమెరికా రక్షణ దళాలు మాత్రమే ఆ మిస్సైల్‌ను ఆపరేట్ చేయగలవు. ఇజ్రాయిల్‌ను కాపాడుకునేందుకు ఇవ్వడం తప్పడం లేదని అమెరికా అధ్యక్షుడు బైడెన్ తెలిపారు. అక్టోబర్ ఒకటో తేదీన ఇజ్రాయిల్‌పై సుమారు 180 క్షిపణులను ఇరాన్ వదిలిన విషయం తెలిసిందే. అయితే ఆ దాడికి ప్రతీకారం తీర్చుకునే ఆలోచనలో ఇజ్రాయిల్ ఉన్నది. అయితే అదునైన సమయం కోసం ఆ దేశం ఎదురుచూస్తున్నది. ఇజ్రాయిల్ వైమానిక దళాల్లో ఉన్న లోపాలను కప్పేందుకు థాడ్ మిస్సైల్ వ్యవస్థను తీసుకువస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ అణు కేంద్రాలపై దాడి చేయవద్దు అని ఇప్పటికే అధ్యక్షుడు బైడెన్ ఆదేశించారు. ఇరాన్ వద్ద ఉన్న ఫతాహ1 లాంటి బాలిస్టిక్ మిస్సైళ్లను ఎదుర్కొవడంలో థాడ్ క్షిపణి వ్యవస్థ పటిష్టంగా పనిచేయనున్నది. బాలిస్టిక్ క్షిపణులపై అత్యంత ప్రభావంతంగా థాడ్ పనిచేస్తుందని ఉత్పత్తి కంపెనీ లాక్‌హీడ్ మార్టిన్ పేర్కొన్నది. అయితే థాడ్‌కు చెందిన అడ్వాన్స్‌డ్ రేడార్‌ను అమెరికా కంపెనీ రేతియాన్ డెవలప్ చేస్తున్నది. థాడ్ క్షిపణి వ్యవస్థలో ఆరు ట్రక్కులతో కూడిన లాంచర్లు ఉంటాయి. ఒక్కొక్క లాంచర్‌పై 8 ఇంటర్‌సెప్టార్లు ఉంటాయి. ఆ క్షిపణి ఖరీదు సుమారు వంద కోట్ల డాలర్లు ఉంటుంది. దాన్ని ఆపరేట్ చేసేందుకు కనీసం వంద మంది సిబ్బంది అవసరం ఉంటుంది. రష్యాపై యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్ కూడా ఆ మిస్సైల్ వ్యవస్థ కోసం పడిగాపులు కాస్తున్నది. థాడ్ క్షిపణి వ్యవస్థ కోసం సౌదీ ఆరేబియా ఆర్డర్ కూడా చేసింది.

# లూనార్ రీసర్చ్ స్పేస్ స్టేషన్ నిర్మించనున్న చైనా

బీజింగ్: లూనార్ రీసర్చ్ స్పేస్ స్టేషన్‌ను నిర్మించేందుకు చైనా ప్రణాళిక వేసింది. మానవులతో కూడిన లూనార్ మిషన్‌ను చేపట్టేందుకు కూడా డ్రాగన్ దేశం ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. అంతేకాదు.. విశ్వాంతరాల్లో నివాసయోగ్యమైన గ్రహాన్వేషణ కూడా చైనా చేపట్టనున్నది. రాబోయే కొన్ని దశాబ్దాల్లో ఈ ప్రాజెక్టులకు చైనా రూపకల్పన చేస్తోంది. చైనాకు చెందిన అంతరిక్ష విభాగం స్పేస్ స్టేషన్ నిర్మాణానికి చెందిన వివరాలను వెల్లడించింది. 2024 నుంచి 2050 వరకు అంతరిక్ష పరిశోధన చేపట్టనున్నట్లు చెప్పింది. చైనా అకాడమీ ఆఫ్ సైన్సెస్, చైనా నేషనల్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్, చైనా మ్యాన్డ్ స్పేస్ ఏజెన్సీ ఆ ప్లాన్‌కు చెందిన ప్రకటన చేసింది. ఇంటర్నేషనల్ లూనార్ రీసర్చ్ స్టేషన్‌ను 2028 నుంచి 2035 మధ్య కాలంలో నిర్మించనున్నారు.



# దక్షిణ కొరియాను కలిపే సరిహద్దు రోడ్లను పేల్చేసిన కిమ్ సైన్యం



ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అన్ని దేశాల అధినేతలతో పోలిస్తే కిమ్ రూటే సపరేటు. ఆయన ఏదైనా చెప్పాడంటే అది కచ్చితంగా చేసి తీరుతాడు. తాజాగా పొరుగు దేశం దక్షిణ కొరియా విషయంలోనూ అదే చేశాడు. చెప్పినట్టుగానే సియోల్‌ను కలిసే సరిహద్దు రోడ్లను పేల్చేయించాడు దక్షిణ కొరియాతో తమకున్న సరిహద్దును పూర్తిగా మూసివేసేందుకు నిర్ణయించామని, ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని ఉత్తర కొరియా సైన్యం నాలుగు రోజుల క్రితం వెల్లడించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే తమ దేశంతో ఉన్న సరిహద్దును దాటే రోడ్ల వద్ద భారీగా సైన్యాన్ని మోహరించి ఆ రోడ్లను పేల్చేయించారు. ఈ విషయాన్ని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ మంగళవారం వెల్లడించారు. తమ వైపు రహదారులను మాత్రం సైన్యం కాపాడుతున్నట్లు తెలిపారు. కాగా, తమ రాజధాని ప్యాంగాంగ్‌పైకి దక్షిణ కొరియా డ్రోన్లను పంపిందని ఉత్తర కొరియా ఆరోపించిన తర్వాత ఇరు దేశాల మధ్య మాటల యుద్ధం తీవ్రమైంది. ఈ క్రమంలోనే దక్షిణ కొరియాతో అనుసంధానం ఉన్న రైలు, రోడ్లను పూర్తిగాకట్ చేసి సరిహద్దు ప్రాంతాలను పటిష్ఠం చేస్తామని గత వారం ఉత్తర కొరియా సైన్యం తెలిపింది. మరోసారి ప్యాంగాంగ్ పైన దక్షిణ కొరియా డ్రోన్లు కనిపిస్తే భయంకరమైన విపత్తును ఎదుర్కోవాల్సి వస్తుందని ఉత్తర కొరియా హెచ్చరించింది. సరిహద్దుల్లో కాల్పుల కోసం ఎనిమిది సైనిక యూనిట్లను సిద్ధంగా ఉంచింది.

# లావా నుంచి మిడ్ రేంజ్ స్మార్ట్ ఫోన్ లావా అగ్ని3.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ లావా ఇంటర్నేషనల్ తన మిడ్ రేంజ్ స్మార్ట్ ఫోన్ లావా అగ్ని3ను భారత్ మార్కెట్లో ఆవిష్కరిం చింది. ఈ ఫోన్ 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేటుతోపాటు 6.78 అంగుళాల అమోలెడ్ డిస్ ప్లే, 1.74 అంగుళాల అమోలెడ్ టచ్ స్క్రీన్ డిస్ ప్లే ఉంటది. ట్రిపుల్ రేర్ కెమెరా సెటప్ తోపాటు సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 7300ఎక్స్ ప్రాసెసర్, 8 జీబీ ర్యామ్ తోపాటు ఆండ్రాయిడ్ 14 వర్షన్ పై పని చేస్తుంది. 66వాట్ల చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. లావా అగ్ని 3ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.20,999 (చార్జింగ్ అడాప్టర్ లేకుండా), చార్జింగ్ అడాప్టర్ తో రూ.22,999 పలుకుతుంది. 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ ఫోన్ రూ.24,999 పలుకుతుంది. హీథర్ గ్లాస్, ప్రిస్టీన్ గ్లాస్ కలర్ ఆప్షన్లలో లభిస్తుందీ ఫోన్. లావా అగ్ని 3 ఫోన్ ఆండ్రాయిడ్ 14 వర్షన్ పై పని చేస్తుంది.

మూడేండ్ల పాటు ఓఎస్ వర్షన్, నాలుగేండ్ల పాటు సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుంది. 4ఎన్ఎం మీడియాటెక్ డైమెన్సిటీ 7300ఎక్స్ ప్రాసెసర్ కలిగి ఉంటుంది. 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా విత్ ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఓఐఎస్), 8-మెగా పిక్సెల్ అల్ట్రావైడ్ కెమెరా విత్ 112 డిగ్రీ ఫీల్డ్ ఆఫ్ వ్యూ, 8-మెగా పిక్సెల్ టెలిఫోటో కెమెరా విత్ 3ఎక్స్ ఆప్టికల్ జూమ్ విత్ ఎలక్ట్రానిక్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ఈఐఎస్), సెల్ఫీలూ, వీడియో కాల్స్ కోసం 16 -మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా విత్ ఈఐఎస్ ఉంటుంది.

# తెలంగాణ నుంచి అరుణాచలంకు అందుబాటు ధరలో టూరిజం ప్యాకేజీ!




హైదరాబాద్: తమిళనాడులో పుణ్యక్షేత్రాల్లో ఒకటైనా అరుణాచలంను సందర్శించేందుకు ఇటీవల పెద్ద ఎత్తున భక్తులు ఆసక్తి చూపిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున ఆలయాన్ని సందర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ టూరిజం భక్తుల కోసం ప్రత్యేక టూరిజం ప్యాకేజీలను ఆపరేట్ చేస్తోంది. హైదరాబాద్ నుంచి అరుణాచలంకు తెలంగాణ టూరిజం 'హైదరాబాద్-అరుణాచలం' పేరుతో ఓ ప్యాకేజీని అందిస్తోంది. హైదరాబాద్ నుంచి ఈ టూర్‌ను ఆపరేట్ చేస్తున్నారు. 3 రాత్రులు, 4రోజుల పాటు ఈ టూర్ సాగుతుంది.

ఇందులో భాగంగా అరుణాచలేశ్వర ఆలయం, కాణిపాకం, వేలూరు గోల్డెన్ టెంపుల్ కవర్ అవుతాయి.

ప్రస్తుతం ఈ టూర్ ప్యాకేజీ అందుబాటులో ఉంది. ఇది తప్పితే మరోసారి అవకాశం కల్పించనున్నారు.

ప్రయాణం ఇలా మొదలవుతుంది: మొదటి రోజు హైదరాబాద్‌లోని బషీర్ బాగ్ నుంచి సాయంత్రం 6.30 గంటలకు ప్రయాణం మొదలవుతుంది. రెండో రోజు ఉదయం 6 గంటలకు కాణిపాకం చేరుకుంటారు. ఫ్రెషప్ అయిన తర్వాత ఉదయం 9 గంటల లోపు దర్శనం పూర్తి చేస్తారు.అనంతరం అక్కడి నుంచి తిరువణ్ణామలైకి బయల్దేరుతారు. మధ్యాహ్నం ఒంటి గంటకు అరుణాచలం చేరుకుంటారు. తర్వాత అరుణాచలేశ్వరస్వామి దర్శనం పూర్తి చేసుకుంటారు.

రాత్రి అరుణాచలంలోనే బస ఉంటుంది. ఇక మూడో రోజు ఉదయం టిఫిన్ పూర్తి కాగానే అక్కడి నుంచి బయల్దేరి మధ్యాహ్నానికి వేలూరు బయలు దేరుతారు. సాయంత్రం దర్శనం పూర్తి అవుతుంది. వెంటనే తిరుగు ప్రయాణం మొదలవుతుంది. 4వ రోజు ఉదయం హైదరాబాద్‌కు చేరుకోవడంతో టూర్ ముగుస్తుంది.

**ప్యాకేజీ ధరలు ఇలా:**

ఏసీ బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఈ టూర్‌లో పెద్దలకు ప్యాకేజీని రూ. 8,000, పిల్లలకు రూ. 6,400గా నిర్ణయించారు. ఈ ప్యాకేజీలో బస్ జర్నీ, హెటల్స్ కవర్ అవుతాయి. ఆలయాల్లో దర్శనం టికెట్లు, భోజనా నికి పర్యాటకులు స్వంతంగానే ఖర్చు భరించాల్సి ఉంటుంది.


# పడిపోతున్న జాబ్ మార్కెట్

న్యూఢిల్లీ,: ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక సంక్షోభం కారణంగా అనేక ప్రముఖ కంపెనీలు కూడా ఉద్యోగ నియామకాల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. చిన్న కంపెనీలు అయితే ఖర్చులు తగ్గించుకుంటున్నాయి. ఉద్యోగా నియామకాలు నిలిపివేశాయి. ఉన్నవారిని కూడా తొలగిస్తున్నాయి. కంపెనీలకు ప్రోత్సాహం లేకపోవడంతో భారత్‌లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో చదివిన విద్యార్థులకు కూడా ఉద్యోగాలు దొరకడం లేదు. విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదివిన విద్యార్థుల పరిస్థితి కూడా ఇలాగే ఉంది. తాజాగా బాంబే ఐఐటీలో చదివిన విద్యార్థులకు వార్షిక వేతనం రూ. 4 లక్షలతో ఉద్యోగాలు ఇవ్వడం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రముఖ కళాశాలల్లో చదివినా ఎక్కువ వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదన్న భావన కనిపిస్తోంది. ఇప్పటికే కాగ్నిజెంట్ నెలకు రూ. 20 వేలతో ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే దానిపై సంస్థ వివరణ కూడా ఇచ్చింది. కానీ, ప్రస్తుతం బాంబే ఐఐటీయన్లకు కూడా మంచి వేతనాలు రాకపోవడం ఆందోళనకు గురిచేస్తోంది.బాంబే ఐఐటీలో చదివిన విద్యార్థులకు గతంలో కంపెనీలు రూ.కోటి వేతన ప్యాకేజీతో ఉద్యోగాలు ఇచ్చేవి. కానీ రూ. 4 లక్షల అత్యల్ప ప్యాకేజీతో నియమించడం ఆర్థిక సంక్షోభానికి అద్దం పడుతోంది. అయినా విద్యార్థులు ఉద్యోగాల్లో చేరడం ప్రస్తుత జాబ్ మార్కెట్ పరిస్థితిని తెలియజేస్తుంది. ప్రపంచ సంస్థలతో చూసుకుంటే.. బారత్‌ల ఇప్పటికీ కొన్ని ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయి. జీతంతో సంబంధం లేకుండా, అందరికీ కాకపోయినా చాలా మందికి ఆఫర్లు వస్తున్నాయి. అయితే యూఎస్ఏ, యూకే, ఆస్ట్రేలియా, కెనడా వంటి దేశాలలో పరిస్తితి దారుణంగా ఉంది. కొత్త ఉద్యోగాలు అటుంచి.. ఉన్న ఉద్యోగాలే ఉంటాయో ఊడతాయో తెలియని పరిస్థితి.వాస్తవానికి, ఐఐటీ బాంబే నుండి గ్రాడ్యుయేట్‌లందరికీ ప్లేస్‌మెంట్‌లు రాలేదు. అనేక బహుళజాతి




మరియు భారతీయ కంపెనీలు ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూలకు వచ్చాయి, కానీ విద్యార్థులు జాగ్రత్తగా ఎంచుకున్నారు. కొందరు కోటి రూపాయల ప్యాకేజీతో ఉద్యోగాలు కూడా పొందారు. మొత్తం 364 కంపెనీలు ఆఫర్ చేశాయి. 1,650 మందికి ఉద్యోగాలు, 22 మంది విద్యార్థులకు కోట్లాది రూపాయల ప్యాకేజీలు వచ్చాయి. ఈ ప్యాకేజీలు ఎలా ఉన్నా, మునుపటి కంటే సంఖ్యలు తక్కువగా ఉన్నాయి. 2,414 మంది విద్యార్థుల్లో 1,979 మంది క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో పాల్గొనగా, 1,475 మంది ఆఫర్ లెటర్‌లు అందుకున్నారు. 78 మంది విద్యార్థులు విదేశాల్లో ఉద్యోగాలు సాధించారు. మిగిలిన వారు ఇప్పటికీ ఉపాధి లేకుండా ఉన్నారు.జాబ్ మార్కెట్ చూసి దేశంలోని ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఇప్పుడు ఆందోళన చెందుతున్నారు, ఐఐటి విద్యార్థులు సంవత్సరానికి రూ. 4 లక్షల ఆఫర్‌లను అంగీకరించవలసి వస్తే, తమ పరిస్థితి ఏంటని భయపడుతున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి అమెరికాలో చదువుతున్న విద్యార్థులకు అన్నింటికంటే దయనీయమైన దుస్థితి. చాలా మంది ఉద్యోగాలు దొరక్క స్వదేశానికి వెళ్తున్నారు. రానున్న సంవత్సరాల్లో పరిస్థితి మరింత దిగజారుతుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి.

# కంటి ఆరోగ్యం జాగ్రత్త



అత్యంత ప్రధానమైనవే అయినప్పటికీ రోజువారీ పనుల్లో పడిపోయి కండ్ల ఆరోగ్యం గురించి మనం అంతగా పట్టించుకోం. అయితే, గంటల తరబడి డిజిటల్ తెరలకు అతుక్కుపోవడం, బల్బుల కాంతిలో గడపడం, ఆధునిక జీవనశైలి మన కండ్ల ఆరోగ్యానికి హాని చేస్తున్నాయి. మొదట్లో ఏమంత ఇబ్బందిగా అనిపించకపో యినా ఈ అలవాట్లు దీర్ఘకాలంలో కంటి సమస్యలకు అంటుకడతా యని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కంటి సమస్యలకు కారణమయ్యే కొన్ని అలవాట్ల పట్ల శ్రద్ధ చూపాలని సలహా ఇస్తున్నారు.

**డిజిటల్ తెరల దెబ్బ:** స్మార్ట్‌ఫోన్లు, టీవీలు, కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌ల తెరలను గంటల తరబడి చూస్తుండటంతో కండ్లు ఒత్తిడికి గురవుతాయి. దీంతో పొడిబారడం, మంట, చూపులో సమస్యలు మొదలైనవి తలెత్తుతాయి. ఇవన్నీ అలా ఉంచితే తెరల నుంచి సోకే బ్లూ లైట్ మన నిద్రా చక్రం మీద దుష్ప్రభావం చూపుతుంది. డిజిటల్ పరికరాల వాడకం తప్పనిసరి కాబట్టి, 20 20 20 నియమాన్ని పాటించాలి. ప్రతి ఇరవై నిమిషాలకోసారి ఇరవై సెకండ్లు విరామం తీసుకోవాలి. ఓ ఇరవై అడుగుల దూరంలో ఉన్న వస్తువును చూడటమే ఈ విధానం. చిన్నపిల్లలు అదేపనిగా డిజిటల్ తెరలకు అతుక్కుపోతే హ్రస్వదృష్టి సమస్య తలెత్తుతుంది. కాబట్టి, ఆరుబయట ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలి. తలనొప్పి, ఎక్కువ రోజులు కండ్లు పొడిబారడం, అలసిపోయినట్టు ఉండటం మొదలైనవి తీవ్రమైన కంటి సమస్యలకు తొలి సంకేతాలు. వీటిని నిర్లక్ష్యం చేస్తే మరిన్ని సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి కండ్లలో అసౌకర్యంగా ఉన్నా, చూపులో ఇబ్బందిగా అనిపించినా కండ్ల డాక్టర్‌ను సంప్రదించడం మంచిది. నిర్లక్ష్యం చేయకూడదు.

**రక్తంలో చక్కెర.. రక్తపోటు:** ఆరోగ్యకరమైన శరీరంతోనే ఆరోగ్యకరమైన కండ్లు సాధ్యమవుతాయి. ఒకవేళ మధుమేహం, అధిక రక్తపోటు ఉంటే కండ్ల మీద దుష్ప్రభావం పడుతుంది. మధుమేహ రోగుల్లో కంటి శుక్లాలు, గ్లకోమా, డయాబెటిక్ రెటినోపతీ, కంటి ఇన్ఫెక్షన్లు తలెత్తే ముప్పు ఎక్కువ. కాబట్టి రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో పెట్టుకోవడం అత్యవసరం.

**సొంతవైద్యం వద్దు:** కండ్లకు ఏదైనా ఇబ్బంది వస్తే డాక్టర్ దగ్గరికి వెళ్లకుండా మనకు తెలిసిన వైద్యమో, తెలిసినవాళ్లు చెప్పిందో చేసేసుకుంటూ ఉంటాం. ఇక స్థానిక మందుల దుకాణానికి వెళ్తే కంటిమంట, అసౌకర్యానికి మామూలు డ్రాప్స్ ఇస్తాడు. అయితే, వీటిలో స్టెరాయిడ్స్ ఉండే అవకాశం ఉంటుంది. దీర్ఘకాలంలో ఇవి కండ్లకు హానిచేస్తాయి. కాబట్టి, కంటి డాక్టర్ సూచించిన డ్రాప్స్ మాత్రమే వాడాలి. **అల్ట్రావయోలెట్ కిరణాలు:** సూర్యుడి కాంతిలో అల్ట్రావయోలెట్ (యూవీ) కిరణాలు కూడా ఉంటాయి. తగిన జాగ్రత్తలు తీసుకోకుండా ఎండలో తిరిగితే కాలం గడిచేకొద్దీ కండ్లలో శుక్లాలు, మాక్యులర్ డిజనరేషన్ (వయసు పెరిగే కొద్దీ తలెత్తే దృష్టిలోపం) లాంటి సమస్యలు తలెత్తుతాయి. సన్ గ్లాసెస్ వాడటం వల్ల అల్ట్రావయోలెట్ కిరణాల నుంచి కండ్లను రక్షించుకోవచ్చు. మనం వాడే సన్‌గ్లాసెస్ కూడా యూవీ ఏ, యూవీ బీ రేడియేషన్ నుంచి కూడా రక్షణను ఇచ్చేవై ఉండాలి. కంటి చూపు బాగుండాలన్నా, కంటి సమస్యల తొలి సంకేతాలను గుర్తించాలన్నా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలి. అయితే, చాలామంది వీటి గురించి అంతగా పట్టించుకోరు. తమ చూపు బాగానే ఉందనుకుని కంటి అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేస్తారు.

# నిర్దోషులే అత్యధికం



### యుఎపిఎ కేసుల్లో రుజువుకాని నేరారోపణలు
### 2014-2022 మధ్య 8,719 కేసులు
### 215 మంది దోషులు, 567 మంది నిర్దోషులు
### కేంద్ర ప్రభుత్వ డేటా వెల్లడి
### తప్పుడు కేసులు పెడుతున్నారని ప్రతిపక్షాల విమర్శ

న్యూఢిల్లీ : కఠినమైన ఉగ్రవాద నిరోధక చట్టం (యుఎపిఎ) కింద నమోదైన కేసుల్లో నేరారోపణలు రుజువు కావడం లేదు. వాటిని రుజువు చేయడం లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు కష్టంగా మారిందని కేంద్రప్రభుత్వం రూపొందించిన డేటా స్పష్టం చేస్తోంది. కేంద్రప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతున్నందు వల్లే ఈ దుస్థితి ఏర్పడిందని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. 2014 నుంచి 2022 వరకు యుఎపిఎ కింద మొత్తం 8,719 కేసులు నమోదయ్యాయి. వీటిలో 567 కేసులలో నిందితులు నిర్దోషులుగా తేలింది. 215 కేసులలోనే నిందితులు దోషులుగా తేలింది.

డేటా ప్రకారం.. 2014లో 976 కేసులు నమోదయ్యాయి. ఆ సంవత్సరం తొమ్మిది మంది మాత్రమే దోషులుగా నిర్ధారణ అయ్యింది. 24 కేసులలో నిందితులు నిర్దోషులుగా తేలింది. ఏటా దాదాపు ఇదే పరిస్థితి కొనసాగింది. 2015లో వివిధ పోలీసు బలగాలు, కేంద్ర ఏజెన్సీలు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో యుఎపిఎ కింద 897 కేసులు నమోదయ్యాయి. 11 కేసుల్లో నేరారోపణలు నమోదవగా, 65 కేసుల్లో నిందితులు నిర్దోషులుగా విడుదలయ్యారు.

2016లో 11 కేసుల్లోనే నేరారోపణలు నమోదయ్యాయి. 22 కేసుల్లో నిర్దోషులుగా విడుదలయ్యారు. 2017 సంవత్సరంలో నిందితులు 34 మంది కాగా, 33 నిర్దోషులుగా విడుదలయ్యారు. దేశవ్యాప్తంగా 901 కేసులు నమోదు చేయబడ్డాయి. 2018, 2019లో వరుసగా.. 1,182 కేసులు, 1,226 కేసులు నమోదయ్యాయి. 2018లో 68 కేసుల్లోనూ, 2019లో 64 కేసుల్లోనూ నిందితులను కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. 2020లో నిర్దోషుల సంఖ్య 99కి పెరిగింది. నేరారోపణలు 27కి తగ్గాయి. 2021లో 39 మంది నిర్దోషులుగా, 27 కేసులలో నేరారోపణలు కొనసాగాయి. 2022 సంవత్సరంలో అత్యధికంగా 153 మంది నిర్దోషులుగా ఉన్నారు. ఆ సంవత్సరం కేవలం 36 నేరారోపణలు మాత్రమే నమోదయ్యాయి. యుఎపిఎ కింద కేసుల్లో నేరారోపణలు రుజువు చేయడం కష్టసాధ్యంగా ఉందని, అటువంటి కేసులలో దర్యాప్తును నిర్వహించడంలో విపరీతమైన సంక్లిష్టత ఎదురవుతోందని, దీనికి ఉన్నత స్థాయి వృత్తి నైపుణ్యం అవసరమని భద్రతా నిపుణులు చెబుతున్నారు.

# గసగసాలతో గంపెడు ప్రయోజనాలు..

## వీటితో ఎన్నో సమస్యలు పరార్?



సాధారణంగా అందరి వంటింట్లో మసాలా దినుసులు తప్పకుండా ఉంటాయి. ఇవి వంటలకు రుచి అందించడమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగిస్తాయి. మసాలా దినుసుల్లో ఒకటి గసగసాలు. ఇవి మంచి పోషక విలువలను కలిగి ఉంటాయి. రోజు వారి ఆహారంలో భాగంగా గసగసాలను చేర్చుకోవడం అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. శరీరంలోని కణాల వాపు తగ్గడానికి, గుండె ఆరోగ్యం పనితీరు మెరుగుపరచడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయి. ఇన్ని లాభాలు ఉన్న గసగసాల గురించిన మరిన్ని ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

భారతీయులు గసగసాల ప్రత్యేకత తెలుసు. వంట రుచిని ఇవి మార్చేస్తాయి. గసగసాలతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వంటగదిలో గసగసాలు అందరికీ సుపరిచితమే. కానీ గసగసాలు వంట చేయడానికి మాత్రమే ఉపయోగపడతాయనుకుంటాం.. కానీ గుండె జబ్బులు, జీర్ణక్రియ, జుట్టు, చర్మ సమస్యలు, నిద్రలేమి, మధుమేహం, ఎముక అసాధారణతలు, నరాల సమస్యలు వంటి అనేకవ్యాధులకు చికిత్స చేసే ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటాయి గసగసాలలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు, పోషకాహారాలు ఉన్నాయి. 100 గ్రాముల మొత్తం గసగసాలలో కింది పోషకాలు ఉంటాయి.. పోషకాల మొత్తం శక్తి 536 కేలరీలు, ప్రోటీన్ 21.43 గ్రాములు, లిపిడ్ (కొవ్వు) 39.29 గ్రా, కార్బోహైడ్రేట్ 28.57 గ్రాములు, ఫైబర్ 25 గ్రాములు, చక్కెర 3.57 గ్రాములు, కాల్షియం 1,250 మిల్లీగ్రాములు, ఐరన్ 9.64 మి.గ్రా, మెగ్నీషియం 357 మి.గ్రా, జింక్ 8.04 మి.గ్రా ప్రధానంగా 3 రకాల గసగసాలు ఉన్నాయి. అవి తెల్ల గసగసాలు (వంట కోసం ఉపయోగించే ఆసియా లేదా భారతీయ గసగసాలు అని పిలుస్తారు), బ్లూ గసగసాలు (యూరోపియన్ గసగసాలుగా పిలుస్తారు, బ్రెడ్, ఇతర మిఠాయిలో ఉపయోగిస్తారు), ఓరియంటల్ గసగసాలు (ఓపియం గసగసాలు అని పిలుస్తారు.

**నిద్రలేమి నుండి ఉపశమనం :** గసగసాలలో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఒత్తిడి ఉపశమనం, ప్రశాంతమైన నిద్రకు దారితీస్తుంది. పడుకునే ముందు పాలలో గసగసాల టీ లేదా గసగసాల పేస్ట్ వేసి తాగడం వల్ల శరీరంలో మెటబాలిజం పెరిగి నిద్ర వస్తుంది. ఇది నిద్రలేమి వంటి సమస్యను నయం చేస్తుంది.

**మహిళల్లో వంధ్యత్వం :** స్త్రీలలో వంధ్యత్వాన్ని నివారించడంలో గసగసాలు, దాని నూనె చాలా మేలు చేస్తాయి. టైడ్ ఫెలోపియన్ ట్యూబ్స్ ఫలదీకరణ గుడ్డు గర్భాశయ గోడకు అటాచ్ చేయకుండా నిరోధిస్తుంది. గసగసాలతో ఫెలోపియన్ ట్యూబ్‌లను ఫ్లష్ చేయడం ద్వారా,ఏదైనా శిధిలాలు లేదా శ్లేష్మ కణాలు కరిగి, అడ్డంకిని తొలగిస్తాయి. తద్వారా సంతానోత్పత్తి అవకాశాలు పెరుగుతాయి. గసగసాలలోని నార కామోద్దీపన లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది లిబిడోను పెంచుతుంది. లైంగిక జీవితాన్ని మెరుగుపరుస్తుంది.

**జీర్ణక్రియలో సహకరిస్తుంది :** ఫైబర్ పుష్కలంగా ఉండే గసగసాలు జీర్ణక్రియను ప్రోత్సహించడానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇది ఆహారం నుండి పోషకాలను గ్రహించడాన్ని పెంచుతుంది. ఇది మలబద్ధకాన్ని నయం చేస్తుంది. మలద్వారం ద్వారా వ్యర్థ పదార్థాలను సులభంగా వెళ్లేలా చేస్తుంది.

**గ్రహణ సామర్థ్యాన్ని పెంపొందించడం:** గసగసాలలో ఐరన్ పుష్కలంగా ఉన్నందున, అవి సహజంగా రక్తాన్ని శుద్ధి చేస్తాయి. రక్తంలో ఎర్ర రక్త కణాలు,హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతాయి. మెదడుకు ఆక్సిజన్, ఎర్ర రక్త కణాల తగినంత సరఫరా న్యూరోట్రాన్స్మిటర్ల ఉత్పత్తిని నియంత్రించడానికి, అభిజ్ఞా శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. దీని ద్వారా మతిమరుపు వంటి సమస్యలు తగ్గుతాయి.

**గుండెను ఆరోగ్యంగా ఉంచడం:** గసగసాలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి.మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. ఇందులోని ఒలీక్ యాసిడ్ రక్తపోటును తగ్గిస్తే, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్ గుండెకు మరింత మేలు చేస్తుంది. ఇది గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం:** గసగసాలలో ఖనిజాలు, జింక్ పుష్కలంగా ఉన్నాయి. ఇవిఎముక ఖనిజ సాంద్రతను పెంచుతాయి, ఎముకలు,బంధన కణజాలాలను బలోపేతం చేస్తాయి. ఎముక పగుళ్ల నుండి రక్షిస్తాయి. ఇందులోని మాంగనీస్ ఎముకలలో కొల్లాజెన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. తద్వారా ఎముకలు దెబ్బతినకుండా కాపాడుతుంది.

**చర్మం, జుట్టు ఆరోగ్యం :** గసగసాలలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. చర్మం, జుట్టు మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే చర్మం మంట, స్కాల్ప్ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. గసగసాలలోని అధిక మొత్తంలో లినోలిక్ యాసిడ్ దురద, కాలిన గాయాలు, స్క్రాప్‌ల చికిత్సలో చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. గసగసాల పేస్ట్‌ను ఫేస్ మాస్క్‌గా ముఖానికి అప్లై చేయడం వల్ల మొటిమలు తొలగిపోయి, శుభ్రమైన, మెరిసే చర్మాన్ని అందిస్తాయి. మీ అందాన్ని మెరుగుపరుస్తుంది.

బరువు తగ్గేందుకు..బరువు తగ్గాలనుకునే వారు కచ్చితంగా గసగసాలు తినాలి.గసగసాలలో ప్రొటీన్, ఫైబర్, ఎనర్జీ, కార్బోహైడ్రేట్స్, ఐరన్, కాల్షియం, జింక్, విటమిన్ బి-6, ఒమేగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మెగ్నీషియం, ప్రొటీన్ వంటి పోషకాలు ఉన్నాయి. గుండె, జీర్ణవ్యవస్థ, జుట్టు, చర్మం, నిద్రలేమి, మధుమేహం, ఎముకలు, నరాల సమస్యలతో సహా అనేక వ్యాధులలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది.

**ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది:** గసగసాలలో కాల్షియం ,కాపర్ ఎక్కువగా ఉంటాయి. మీ ఎముకలు బలహీనంగా ,నొప్పిగా ఉంటే గసగసాలు తినడం మంచిది. గసగసాలు ఎముకలను బలపరుస్తాయి. ఇందులోని మాంగనీస్ ప్రొటీన్ కొల్లాజెన్ ఏర్పడటానికి సహాయపడుతుంది. ఇది తీవ్రమైన ఎముక నష్టాన్ని నివారించవచ్చు.

**రోగనిరోధక శక్తిని పెంచుతుంది :** గసగసాలలో బయోయాక్టివ్ పదార్థాలు ,యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. అనేక రకాల ఇన్ఫెక్షన్ల నుండి శరీరాన్ని రక్షిస్తుంది. బలమైన యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ లక్షణాలతో, జింక్ జ్వరం, చలి, గొంతు నొప్పి ,ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్‌లను నివారించడంలో అత్యంత ప్రభావవంతమై నది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. గసగసాలలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది.

# మరో రైలు ప్రమాదానికి భారీ కుట్ర..?

## ట్రాక్‌పై బరువైన సిమెంట్ దిమ్మెలు



ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో రైలు పట్టాలపై సిలిండర్ పెట్టి రైలును పట్టాలు తప్పించేందుకు దుండగులు యత్నించిన ఘటన మరవక ముందే అలాంటి ఘటనే తాజాగా మరొకటి చోటు చేసుకుంది. రాజస్థాన్‌లోని అజ్మీర్ లో రైలు ప్రమాదానికి దుండగులు భారీ కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. ఫులేరా -అహ్మదాబాద్ రూట్‌లో రైలు ట్రాక్‌పై దుండగులు సుమారు 70 కేజీల బరువైన సిమెంట్ దిమ్మెనుఉంచారు. దీంతో రైలు సిమెంట్ దిమ్మెను ఢీ కొట్టుకుంటూ ముందుకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో రైలు ఇంజిన్‌తోపాటు కొంత భాగం దెబ్బతిన్నది. ఈ ఘటనపై లోకో పైలట్ ఆర్పీఎఫ్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ప్రమాద ప్రాంతంలో విరిగిన సిమెంట్ దిమ్మె భాగాలను గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, రెండురోజుల క్రితం యూపీలో భివాండి-ప్రయాగ్‌రాజ్ కాళిందీ ఎక్స్‌ప్రెస్‌కు కాన్పూర్‌లో పెను ప్రమాదం తప్పిన విషయం తెలిసిందే. ట్రాక్‌పై ఉంచిన గ్యాస్ సిలిండర్‌ను రైలు ఢీకొంది. అయితే రైలుకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. రైలును పట్టాలు తప్పించడానికి జరిగిన విద్రోహ చర్యగా దీనిని భావిస్తున్నామని, ఘటనా స్థలిలో ఒక పెట్రోల్ బాటిల్, అగ్గిపెట్టెను స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి 8.20 గంటలకు రైలు అతివేగంతో వెళ్తుండగా, పట్టాలపై ఎల్పీజీ సిలిండర్ ఉండటాన్ని గమనించిన లోకో పైలెట్ ఎమర్జెన్సీ బ్రేకులు ప్రయోగించారు. అయినప్పటికీ రైలుసిలిండర్‌ను ఢీకొనడంతో అది పట్టాలకు దూరంగా ఎగిరిపడింది. ఘటనపై కేసు నమోదైందని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీస్ అధికారి చెప్పారు.

# మళ్లీ అండర్ వరల్డ్ డాన్ శకం..?

ముంబై, : ముంబై అండర్ వరల్డ్ మళ్లీ యాక్టీవ్ అయింది. గతంలో ముంబై చీకటి సామ్రాజ్యాన్ని లీడ్ చేసిన డీ-కంపెనీ దాదాపు ఫేడవుటైపోవడంతో ఇప్పుడు కొత్త గ్యాంగ్ ఎంటరైంది. అండర్ వరల్డ్‌కి నయా దావూద్ వచ్చాడు. అతను ఉండేది జైల్లో.. కానీ జరిగే హత్యలు జరిగిపోతుంటాయి. కటకటాల్లో ఉండే ఏడు దేశాల్లో నెట్‌వర్క్ మెయింటేన్ చేస్తున్నాడు. ఫైనాన్స్ క్యాపిటల్‌ని గడగడలాడిస్తున్న ఈ కిల్లర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చాడు..? దావూద్‌ని రీప్లేస్ చేయాల నుకుంటున్నాడా..? అతని హిట్ లీస్ట్‌లో ఇంకా ఎవరున్నారు..? ఇదే ఇప్పుడు పోలీసులను ముచ్చెమటలు పట్టిస్తోంది.గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్.. ఉత్తర భారతాన్ని వణికిస్తున్న కొత్త కటౌట్ ఇది. మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్యతో గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. గత కొన్నేళ్లుగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్.. దేశంలో తీవ్ర అశాంతిని నెలకొల్పుతుండటంతో మరోసారి నైన్టీస్ దేశాన్ని వణికించిన అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం గుర్తుకు వస్తున్నాడు. దావూద్ ఇబ్రహీంకు చెందిన డీ-కంపెనీతో ఎన్ఐఏ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌ను పోల్చింది.

చిన్న చిన్న నేరాలతో నెట్‌వర్క్‌ను విస్తరించిన దావూద్ ఇబ్రహీం లాగే లారెన్స్ బిష్ణోయ్ కూడా ఉగ్రవాద సిండికేట్‌గా పనిచేస్తున్నట్లు ఎన్ఐఏ అనుమానం. డ్రగ్స్ అక్రమ రవాణా, టార్గెట్ కిల్లింగ్స్, దోపిడీ రాకెట్ల ద్వారా దావూద్ ఇబ్రహీం తన నెట్‌వర్క్‌ను విస్తరించి.. ఆ తర్వాత పాకిస్థాన్ ఉగ్రవాదులతో కలిసి డీ-కంపెనీని ఏర్పాటు చేశాడు. ఇక అదే రకంగా చిన్న చిన్న నేరాలతో మొదలైన లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్.. ప్రస్తుతం ఉత్తర భారతదేశాన్ని శాసిస్తుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.పంజాబ్‌కు చెందిన 31 ఏళ్ల లారెన్స్ ప్రస్తుతం సబర్మతి జైల్లో ఉన్నా, తన గ్యాంగ్‌ను నిరాటంకంగా నిర్వహిస్తున్నాడు. కటకటాల వెనక నుంచే తన ముఠాను ఆపరేట్ చేస్తున్నాడు. పొలిటీషియన్లనే కాదు.. బాలీవుడ్‌ను సైతం ఒంటిచేత్తో వణికిస్తున్న నేరగాడు. ఇంటర్మీడియట్ చదివి.. పంజాబ్ యూనివర్సిటీ డీఏవీ కాలేజీలో చేరి.. అక్కడే నేషనల్ రేంజ్ అథ్లెట్‌గా..

స్టూడెంట్ లీడర్‌గా ఎదిగాడు. లా పూర్తి చేశాక గోల్డీ బ్రార్ అనే గ్యాంగ్‌స్టర్‌తో పరిచయం పెంచుకుని, సంఘ వ్యతిరేక శక్తిగా మారాడు. గ్యాంగ్‌వార్‌లో భాగంగా అతడి ప్రియురాలు సజీవదహనం కావడంతో.. అక్కడినుంచి ఇంకా హార్డ్‌కోర్ క్రిమినల్‌గా మారాడు. లారెన్స్ శాకాహారి. తినేది వెజ్ అయినా.. మనుషుల్ని మాత్రం మటన్ కొట్టినట్టు కొట్టి చంపేస్తున్నాడు. 2018లో బాలీవుడ్ స్టార్ సల్మాన్‌ఖాన్ హత్యకు కుట్ర పన్ని.. జాతీయ స్థాయి వార్తలకెక్కాడు బిష్ణోయ్.

ఏడు దేశాల్లో నెట్‌వర్క్ నడుపుతున్నాడు. ప్రస్తుతం బిష్ణోయ్ గ్యాంగ్‌లో అనేక ప్రొఫెషనల్ షూటర్లు ఉన్నారు. వీరి నెట్‌వర్క్ పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌లలో విస్తరించింది. లారెన్స్‌ను చంపేందుకు ఢిల్లీలోని గ్యాంగ్‌స్టర్లు ఇంకా కాచుకు కూర్చోవడంతో, అతడిని వివిధ కేసుల్లో కోర్టుకు తరలించడం కూడా పోలీసులకు కత్తిమీద సాముగా మారింది.

# చుట్టూ నీరు.. ఆగని కన్నీరు!



తాడిమర్రి, : ప్రభుత్వాలు మారినా తాడిమర్రి మండలంలోని కొన్ని గ్రామాల దుస్థితి మాత్రం మారడంలేదు.ఏళ్ల తరబడి నీటి కష్టాలు తీరడంలేదు. రామాపురం, చిల్లవారిపల్లి, చిల్లకొండాయపల్లి గ్రామాల్లో నీటిఎద్దడి నివారణకు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఒక రోజు, రెండ్రోజులు కాదు ఏకంగా 4 నెలలుగా ఆయా గ్రామాలకు నీటి ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నారంటే సమస్యకు శాశ్వత పరిష్కారంపై చూపుతన్న నిర్లక్ష్యం ఇట్టే అర్థమవుతోంది. ఎన్నికల్లో ప్రచారానికి వచ్చిన సందర్భంగా తప్పకుండా తాగునీరందిస్తామని హామీ ఇచ్చిన నాయకులు అనంతరం ముఖం చాటేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. కూలీ పనులను సైతం మానుకుని ట్యాంకరు నీటి కోసం ఎదురుచూస్తున్నారంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మండల సరిహద్దులో చిత్రావతి జలాశయం ఉంది. ఈ జలాశయం మండలంలోని పలు గ్రామాల చుట్టూ విస్తరించింది. అయినా గ్రామాలకు తాగునీరందని దుస్థితి నెలకొంది. జలాశయంలో పది టీఎంసీల నీటిని నిల్వ చేసినప్పుడు కూడా పరిసర గ్రామాల్లో దాహం కేకలే వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వంద కి.మీ. దూరంలో ఉన్న గ్రామాలకు చిత్రావతి జలాశయం నుంచి సత్యసాయి తాగునీటి సంస్థ ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తోంది. దగ్గరలో ఉన్న గ్రామాలకు మాత్రం దాహార్తి తీర్చట్లేదు. చిల్లవారిపల్లి, చిల్లకొండాయపల్లి గ్రామాలు చిత్రావతి జలాశయానికి కేవలం పది కి.మీ. దూరంలోనే ఉన్నాయి. రామాపురంలో తాగునీటి సమస్యతో ఆ గ్రామం ప్రజలు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. 6, 7 నెలలుగా నాయకులు రోజూ 5 ట్యాంకర్లు ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేస్తున్నారు. గత మూడేళ్లుగా ప్రతి మండల సర్వసభ్య సమావేశంలో ఆ గ్రామాల్లో తాగునీటి కష్టాలు – ప్రజలు పడుతున్న ఇబ్బందులను సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది.

# యథేచ్ఛగా గ్రానైట్ బండలు అక్రమ రవాణా..!

కుప్పం:కుప్పం మండలం గుడ్లనాయనిపల్లె పంచాయతీ ఊరినాయనికొత్తూరు వద్ద అనధికారికంగా గుట్టను చదును చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంనుంచి మొదలైన ఈ క్వారీయింగ్ ఇప్పుడూ కొనసాగుతోంది. ఇక్కడినుంచి క్వారీ బండలను తమిళనాడుకు తరలించడం నిత్యకృత్యంగా మారుతోంది. సమీప గ్రామస్థులు ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకునే వారు లేకుండా పోయారు. దీంతో చివరకు గ్రామస్థులే నడుం బిగించారు. అక్రమ క్వారీ వద్ద రెండు లారీలకు గ్రానైట్ బండలు లోడ్ చేస్తుండగా గ్రామస్థులు దాడిచేసి అడ్డుకున్నారు. అందులో ఒక లారీకి అప్పటికే లోడ్ కాగా, ఇంకో లారీకి లోడింగ్ జరుగుతోంది. ఆ సమయంలో గ్రామస్థులు వెళ్లేసరికి డ్రైవర్లతోపాటు వారితో ఉన్న ఒకరిద్దరు గుర్తు తెలియని వ్యక్తులు బెదిరించడానికి ప్రయత్నించారు. గ్రామస్థులు తిరగబడే సరికి, డ్రైవర్లు వాహనాలు వదిలి పారిపోయారు. పోలీసులకు సమాచారం ఇవ్వగానే వాళ్లు వచ్చి లోడింగ్ పూర్తయిన లారీని సీజ్ చేసి ఆర్టీసీ డిపో ఆవరణలో ఉంచారు. వీటిని పరిశీలించి పర్మిట్లు ఉందా లేదా, అక్రమమా సక్రమమగా తేల్చాల్సిన బాధ్యత మైనింగ్ అధికారులది. కుప్పం మండలంలోని కృష్ణదాసనపల్లె వద్ద అధికారంలో ఎవరు ఉన్నారన్నదానికి అతీతంగా ఎప్పటినుంచో గ్రానైట్ క్వారీ నడుస్తోంది. టీడీపీ ప్రభుత్వం వచ్చాక, అనుమతులు రద్దయ్యాయి. అయినా సరే, ఇక్కడినుంచి యథేచ్ఛగా గ్రానైట్ అక్రమంగా రవాణా అవుతున్నదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈనెల 7వ తేదీన పట్టుబడి వదిలేసిన గ్రానైట్ లారీ ఈ క్వారీనుంచే బయలుదేరిందన్న అనుమానాలను పలువురు ఇప్పటికీ వ్యక్తం చేస్తున్నారు. కుప్పం మండలం పైపాళ్యం గ్రామస్తుడు ఒకరి లారీని గ్రానైట్ రవాణాకు




వాడడంతోపాటు డ్రైవర్ కూడా అదే గ్రామానికి చెందినవాడు కావడం ఈ అనుమానాలకు ప్రధాన కారణం. ˇట్టుబడ్డ లారీ ఊరినాయనిపల్లె కొత్తూరు గ్రామ సమీపంలో గల క్వారీవద్ద ఉన్నది. ఇక్కడ అసలు క్వారీకి ఇప్పుడు కాదుకదా, గతంలో ఎప్పుడూ అనుమతులు లేవు. ఈ క్వారీ విషయం, స్థానిక రెవెన్యూ, పోలీస్, చివరకు పలమనేరులో కార్యాలయంగల మైనింగ్ శాఖ అధికారులకు కూడా తెలుసు. అయినా చర్యలు లేవు. గ్రానైట్ లారీని రెడ్ హ్యాండెడ్‌గా గ్రామస్థులు పట్టుకుని, పోలీసులకు అప్పగించి 24 గంటలు గడిచినా పోలీసు, మైనింగ్ శాఖాధికారులు ఒకరిమీద ఒకరు చెప్పుకోవడం తప్ప, చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలను తావిస్తోంది. ఈ నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష రాజకీయాలు కలగలసిపోయిన ఒక వ్యవస్థ గ్రానైట్ అక్రమ రవాణాను శాసిస్తున్నదన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. వెంటనే జిల్లా అధికార యంత్రాంగం కదిలి, గ్రానైట్ అక్రమ కార్యకలాపాలను అడ్డుకోకపోతే ప్రభుత్వంతోపాటు, అధికార పార్టీకి కూడా ప్రజల్లో చెడ్డపేరు వచ్చే ప్రమాదం ఉంది.


# ఉపాధ్యాయుల సర్దుబాటుకు శ్రీకారం



అనంతపురం:ప్రభుత్వ పాఠశాలల్లో అదనంగా ఉన్న ఉపాధ్యాయులను గుర్తించి కొరత ఉన్నచోట సర్దుబాటు చేయాలని విద్యాశాఖ కమిషనర్ నుంచి మార్గదర్శకాలు వచ్చాయి. ఈ ప్రక్రియ ఆరంభమైంది. కొన్నిచోట్ల విద్యార్థుల సంఖ్య తక్కువగా, ఉపాధ్యాయులు ఎక్కువగా, మరికొన్నిచోట్ల విద్యార్థులు ఎక్కువగా ఉన్నా.. టీచర్లు తగినంతమంది లేరు. దీంతో ఆయా పాఠశాలల్లో బోధన కుంటుపడుతోంది. కొన్ని సబ్జెక్టులకు కనీసం ఒకరూ కూడా బోధించేవారు లేరు. సమస్య పరిష్కరించడానికి విద్యాశాఖ చర్యలు ప్రారంభించింది. కొందరు సర్‌ప్లస్‌లో ఉన్నా విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలలకు వెళ్లడానికి నిరాకరిస్తున్నారు. అధికారులపై వివిధ రకాల ఒత్తిళ్లు చేసి అక్కడే ఉంటామంటున్నారు. గత సంవత్సరం రాజకీయ ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గి సర్దుబాటు సక్రమంగా జరగలేదు. సర్దుబాటు చేసినా ఉపాధ్యాయులు పాత పాఠశాలల్లోనే కొనసాగారు. కొన్నిచోట్ల ఉపాధ్యాయుల కొరత ఉంది. ఆయా పాఠశాలల్లో 585 మంది అవసరం ఉంది. మిగులు ఉపాధ్యాయులను సర్దుబాటు చేసినా 483 మంది అదనంగా ఉంటారు. ఈనెల 9వ తేదీ వరకూ విద్యార్థుల నమోదు సంఖ్యను ఆధారంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తి ప్రకారం అదనంగా ఉన్నవారిని గుర్తించారు. వారిని మండలస్థాయిలో సర్దుబాటు చేస్తారు. అక్కడా అదనంగా ఉంటే వారిని డివిజన్‌స్థాయిలో సర్దుబాటు చేస్తారు. డివిజన్ స్థాయిలో కూడా మిగిలితే జిల్లాస్థాయిలో సర్దుబాటు చేస్తారు. అయితే కొన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్‌లను ఎస్జీటీలుగా నమోదు చేశారు. సీనియారిటీ కూడా సక్రమంగా నమోదు చేయకపోవడంతో సమస్యలు తలెత్తాయి. అదనపు ఉపాధ్యాయుల జాబితాలో చేరడంతో ఇతర పాఠశాలలకు వెళ్లాల్సి వస్తోంది. వివిధ రకాల సమస్యలతో ఉపాధ్యాయులు తమను ప్రస్తుతం పనిచేస్తున్న పాఠశాలల్లోనే ఉంచాలని వినతులు అందజేశారు. సర్దుబాటు ప్రక్రియను వివిధ ఉపాధ్యాయ సంఘాలు బహిష్కరించాయి. ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయాల వద్ద సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఫ్యాప్టో జిల్లా అధ్యక్షుడు సిరాజుద్దీన్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి మాట్లాడుతూ సర్దుబాటు ప్రక్రియ అసంబద్ధంగా ఉందన్నారు. 117 జీవో రద్దు చేసి, ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలన్నారు. సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా సర్దుబాటు చేస్తున్నారని విమర్శించారు. 'అనంతపురం నగరంలోని పొట్టిశ్రీరాములు నగరపాలకోన్నత పాఠశాలలో 690 మంది విద్యార్థులు, 33 మంది ఉపాధ్యాయులున్నారు. 7 మంది అదనంగా ఉన్నట్లు గుర్తించారు. తెలుగు, ఇంగ్లిష్ సబ్జెక్టులు బోధించే ఉపాధ్యాయులు 12 మంది ఉన్నారు. వీరిలో ఆరుగురు అదనంగా ఉన్నట్లు గుర్తించారు. నాలుగో రోడ్డులోని నేతాజీ నగరపాలకోన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడు ఒక్కరు, శ్రీకృష్ణదేవరాయ నగరపాలకోన్నత పాఠశాలలో ఒక్కరు కూడా లేరు. ఎస్కేడీ పాఠశాలలో 10 మంది ఉపాధ్యాయుల అవసరం ఉంది. అదనంగా ఉన్న ఉపాధ్యాయులను కొరత ఉన్నపాఠశాలలకు సర్దుబాటు చేస్తున్నారు.'

# అడవుల పరిరక్షణతో ఏనుగుల సంరక్షణ

కుప్పం : అడవులను పరిరక్షించడం ద్వారా ఏనుగుల సంరక్షణ సాధ్యమవుతుందని కడా ప్రాజెక్టు ఆఫీసర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. కుప్పంలో ప్రపంచ ఏనుగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వికాస్ మర్మత్ మాట్లాడుతూ ఏనుగులు సాధు జంతువులని, వాటిని కాపాడుకోవాలని అన్నారు. రామకుప్పం మండల పరిధిలోని ముద్దనపల్లె ఉన్నత పాఠశాల ఆవరణలో రామకుప్పం అటవీ డిప్యూటీ రేంజ్ అధికారి ధనుంజయుడు అటవీ సిబ్బంది, టీడీపీ నేతలతో కలిసి మొక్కలు నాటారు. ననియాల కౌండిన్య ఎలిఫెంట్ క్యాంపులో కుంకీ ఏనుగులు జయంత్, వినాయక్‌లకు స్నానపానాదులు చేయించి, ప్రత్యేక రంగులతో అలంకరించారు. వాటికి పూజలు చేసి, పండ్లు, ఫలహారాలు అందజేశారు. అటవీ సిబ్బంది ననియాల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏనుగుల కదలికలు, ఏనుగుల దాడి నుంచి తప్పించుకునే మెలకువలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎఫ్ఆర్వో జయశంకర్‌తోపాటు డీఆర్వోలు, టీడీపీ ఎస్సీ



సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణానాయక్, బీసీసెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మనోహర్, తెలుగు యువత మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విశ్వనాథ్, వెంకటాచలం, సీనియర్ నేతలు రామ్మూర్తి, జేయి, రఘు, నందీశ్వర్, నాగరాజు, సుబ్రహ్మణ్యంనాయుడు, మంజునాథ్, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అరటి పంటకు శ్రావణ శోభ



తాళ్లపూడి : కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల పరిధిలో 11,205 ఎకరాల్లో అరటిపంట సాగు చేస్తున్నారు. అత్యధికంగా నిడదవోలు నియోజకవరంలోని పెరవలి, కొవ్వూరు నియోజకవర్గంలోని తాళ్లపూడి మండలం రావూరుపాడు, పెద్దేవం, కొవ్వూరు మండలం పెనకనమెట్ట, సావరం, దొమ్మేరు, చిడిపి తదితర ప్రాంతాల్లో విస్తారంగా ఉంది. ఇక్కడి నుంచి తూర్పుగోదావరి, విశాఖపట్నం, గుంటూరు, కర్ణాటక, ఒడిశా తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. పక్వానికి వచ్చిన పంటను శీతల గిడ్డంగిలో నిల్వ చేసి ధర వచ్చిన తర్వాత విక్రయిస్తుంటారు. శ్రావణమాసం నేపథ్యంలో వ్యాపారులు రైతుల వద్దకు వచ్చి అరటి గెలలను కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల రైతులకు మద్దతు ధర లభిస్తోంది. ప్రస్తుతం కర్పూరం రకం అరటికి డిమాండ్ ఎక్కువగా ఉంది. కర్పూరంతోపాటు చక్రకేళి, పచ్చఅరటి, అమృతపాణి, కూర అరటి రకాలకు గిరాకీ ఉంది. సరైన దిగుబడి లేకపోవడం, డిమాండ్ ఉండటం ధర పెరగడానికి కారణమని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. కర్పూరం గెల రైతు వద్ద రూ.400 ఉండగా వ్యాపారి వద్ద రూ. 900 ధర పలుకుతోంది. ఇతర రకాలు కిలో రూ.15 చొప్పున విక్రయిస్తున్నారు. వరలక్ష్మీ వత్రం సమయానికి ఈ ధర మరింత పెరిగే అవకాశముందని వ్యాపారులు చెబుతున్నారు. వేసవిలో అరటి దిగుబడి అంతగా లేదు. ఆషాఢమాసంలో పెద్దగా ధర రాలేదు. శ్రావణమాసంలో పూజలు ఉండటంతో ధరలు బాగానే ఉన్నాయి. గెలల పరిమాణం బట్టి ధర లభిస్తోంది.

# బీసీ హాస్టల్లో కలుషిత ఆహారం



తిరుపతి : రేణిగుంట బీసీ బాలుర వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 14మంది విద్యార్థులు అస్వస్థత పాలయ్యారు. హాస్టల్ భోజనంతో పాటు వెనుక ఓ ఇంట్లో జరిగిన గృహప్రవేశ ఫంక్షన్‌లో చేసిన మిక్చర్, మైసూర్‌పాక్‌ను విద్యార్థులకు అందజేశారు. తిన్న విద్యార్థుల్లో 15మందికి విరేచనాలు, వాంతులు కావడంతో తొలుత రేణిగుంట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అనంతరం తిరుపతి రుయాస్పత్రికి పంపించగా అత్యవసర విభాగంలో చేర్చుకుని వైద్యం అందించారు. .

అనంతరం చిన్నపిల్లల వార్డుకు తరలించారు. ఒకటి రెండు రోజులు పరిశీలనలో ఉంచి విద్యార్థులు పూర్తిగా కోలుకున్న తరువాత డిశ్చార్జి చేస్తామని చిన్నపిల్లల వైద్య విభాగాధిపతి మనోహర్ తెలిపారు. డీఎంహెచ్‌వో శ్రీహరి రుయాస్పత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శిం చారు. అంతకుముందు

జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి చంద్రశేఖర్, సహాయ అధికారి జోత్స్న, డీఎంహెచ్‌వో శ్రీహరి, డీపీవో సుశీలాదేవి రేణిగుంట ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. హాస్టల్లోని గదులు, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. డీఎంహెచ్‌వో శ్రీహరి

మీడియాతో మాట్లాడుతూ హాస్టల్‌కు వెంటనే పర్మినెంట్ వార్డెన్‌ను నియమించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీడీవో విష్ణు చిరం జీవి, డాక్టర్ చత్ర ప్రకాషరెడ్డి, ఈవోపీఆర్డీ వెంకటరత్నప్రభ, ఎంఈ వో రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులకు బారులు తప్పేనా?



అమరావతి: నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టులు నిండటంతో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో ఖరీఫ్ సీజన్ పంటలకు సాగునీటి భరోసా లభించింది. కాలువలకు నీటిని విడుదల చేస్తుండటంతో రైతులు పంటల సాగులో నిమగ్నమయ్యారు. పల్నాడులో ఇప్పటికే పత్తి పంట సాగు చేయగా వరి పంట ఇప్పుడు సాగు చేస్తున్నారు. మొక్కజొన్న సాగు ఊపందుకుంది. మిర్చి నారు సిద్ధం చేసుకున్న రైతులు నాట్లు వేస్తున్నారు. కృష్ణా పశ్చిమ డెల్టాలో వరి పంట ఇప్పటికే సాగయింది. సకాలంలో డెల్టాలో కాలువలకు నీటిని విడుదల చేయడంతో రైతులు వెద పద్ధతిలో సాగు చేశారు. ఆయకట్టు చివరి భూముల రైతులు లోతట్టు ప్రాంతంలో నాట్లు వేశారు. సాగర్, డెల్టా కాలువల కింద పూర్తి ఆయకట్టు సాగులోకి వస్తుండటంతో ఎరువుల వినియోగం పెరుగుతుంది. అందుకు అనుగుణంగా వ్యవసాయశాఖ అవసరమైన ఎరువులను అందుబాటులోకి తేవడానికి వెంటనే అప్రమత్తం కావాలి. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎరువుల దుకాణాల వద్ద జనం బారులుదీరే పరిస్థితి తలెత్తకుండా యంత్రాంగం మేల్కొనాల్సి ఉంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలో వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటలు ఎక్కువగా సాగు చేస్తారు. పంట సాగు చేసి 20 నుంచి 60 రోజుల వ్యవధిలో డీఏపీ చల్లుతారు. ఏ పంటకైనా డీఏపీతోపాటు కొంత యూరియా కలిపి వాడతారు. డెల్టా వరి పంట సాగై 25 నుంచి 35 రోజుల వ్యవధిలో ఉంది. ప్రస్తుతం డీఏపీ, యూరియా కలిపి చల్లుతున్నారు. పల్నాడు, బాపట్ల, గుంటూరు జిల్లాలో పత్తి సాగు చేసిన రైతులు డీఏపీ, యూరియా కలిపి చల్లుతున్నారు. పల్నాడు జిల్లాలో వరి సాగు మొదలుకావడంతో డీఏపీ వినియోగం పెరగనుంది. ఇప్పటివరకు సాగు నీటిపై భరోసా లేకపోవడంతో పంటల సాగు ఎలా ఉంటుందోనని ఎరువులపై యంత్రాంగం పెద్దగా దృష్టిసారించలేదు. అందుకు అనుగుణంగా వ్యవసాయశాఖ అవసరమైన ఎరువులను అందుబాటులోకి తేవడానికి వెంటనే అప్రమత్తం కావాలి. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఎరువుల దుకాణాల వద్ద జనం బారులుదీరే పరిస్థితి తలెత్తకుండా యంత్రాంగం మేల్కొనాల్సి ఉంది.గుంటూరు,బాపట్ల, పల్నాడు జిల్లాలో వరి, మిర్చి, పత్తి, మొక్కజొన్న పంటలుఎక్కువగా సాగు చేస్తారు. పంట సాగు చేసి 20 నుంచి 60 రోజులగుంటూరు జిల్లాలో ఎరువులు నిల్వలు కొంత మెరుగ్గా ఉన్నా పల్నాడు, బాపట్ల జిల్లాలో డీఏపీ నిల్వలు కొంత తక్కువగా ఉన్నాయి. ఇక్కడ డిమాండ్ పెరిగితే అవసరాలకు అనుగుణంగా సరఫరాపై సందిగ్ధం కొనసాగుతోంది. బహిరంగ మార్కెట్‌లో రైతులు ప్రైవేటువ్యాపారుల నుంచి డీఏపీ ఎరువు కావాలంటే లింకు ఉత్పత్తులు కొనుగోలు చేయాలని షరతు పెడుతున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**